


PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక




సంపుటి: 5 సంచిక: 59, పేజీలు - 08

శనివారం, ఆగస్టు 2, 2025 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

## నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం షెడ్యూల్ విడుదల

**- ఆగస్టు 7న నోటిఫికేషన్, 21న నామినేషన్‌కు చివరి తేదీ**




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) నూతన ఉపరాష్ట్రపతి ఎన్నికకు శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. ఈ మేరకు ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసింది. సెప్టెంబర్ 9న నూతన ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. జగదీప్ ధన్‌ఖడ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేయగా, దానిని రాష్ట్రపతి ఆమోదించడంతో నూతన ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఆగస్టు 7న నోటిఫికేషన్ విడుదల, 21న నామినేషన్ దాఖలుకు చివరి తేదీ, 22న స్క్రూటినీ ఉంటుంది.

2లో..

## రాజధాని నగరంలో సిగరెట్ తాగకుండానే లంగ్ క్యాన్సర్

**- ఢిల్లీలో తీవ్రస్థాయిలో వాయు కాలుష్యం**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) సాధారణంగా సిగరెట్, బీడీలు, చుట్టలు తాగే వారిలో అధికంగా లంగ్ క్యాన్సర్ కనిపిస్తుందని తెలిసిందే. కానీ దేశ రాజధాని ఢిల్లీలో నివసించే ప్రజలు కేవలం పొగతాగడం వల్ల మాత్రమే కాకుండా, పెరిగిపోతున్న

2లో..

## జులైలో రూ. 1.96 లక్షల కోట్ల జీఎస్టీ వసూళ్లు

**- జులై మాసం డేటా విడుదల చేసిన కేంద్రం**




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశంలో జులై నెల వసూళ్ల డేటాను కేంద్ర ప్రభుత్వం నేడు విడుదల చేసింది. గత ఏడాది జులైతో పోలిస్తే, ఈ జులై మాసంలో జీఎస్టీ వసూళ్లు 7.5 శాతం పెరిగి రూ. 1.96 లక్షల కోట్లకు చేరాయి. దేశీయ లావాదేవీలు, దిగుమతుల నుంచి వచ్చిన ఆదాయం ఈ పెరుగుదలకు కారణం. అయితే,

2లో..

# జర్నలిస్ట్ పదానికి అర్థం లేకుండా పోతుంది



- జర్నలిజం ముసుగులో కొన్ని రాజకీయ పార్టీల పత్రికలు వింత పోకడలు
- క్షీణిస్తున్న జర్నలిస్టుల విశ్వసనీయతపై సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన
- నిజమైన జర్నలిస్టులు ఆత్మపరిశీలన చేసుకోవాలని పిలుపు
- ఈ రోజుల్లో ఎవరు పడితే వాడే జర్నలిస్టు అన్న ముఖ్యమంత్రి
- ఫేక్ జర్నలిస్టులకు వేరు చెయ్యాలన్న సీఎం రేవంత్ రెడ్డి
- ప్రభుత్వ పనితీరుపై విమర్శలను స్వీకరిస్తామని, తప్పులు సరిదిద్దుకుంటామని వెల్లడి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తాజాగా జర్నలిస్టులపైన సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ లో ఓ దినపత్రిక వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుతం మారుతున్న జర్నలిజం పోకడల పైన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గతంలో జర్నలిస్టులకు అన్ని రంగాల పైన పట్టు ఉండేదని, ప్రస్తుత మీడియాలో వింత పోకడలు వచ్చాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో తమ భావజాలాన్ని ప్రజలకు వివరించేందుకు పత్రికలను నడిపేవారని, కానీ ఈ రోజుల్లో రాజకీయ పార్టీల పత్రికలు వింత పోకడలతో వ్యవహరిస్తున్నాయని ఆయన ఆరోపించారు. తమ సంపాదనను కాపాడుకోవడానికి, తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి రాజకీయ పత్రికలు కొన్ని పని చేస్తున్నాయని రేవంత్ రెడ్డి తెలిపారు. దీంతో జర్నలిస్టు

2లో..

## సొంత దర్యాప్తులో ఆటంబాంబు లాంటి ఆధారాలు గుర్తించాం

**- ఈసీపై రాహుల్ గాంధీ ఆగ్రహం**




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఓట్ల విషయంలో ఆరు నెలల పాటు సొంతగా దర్యాప్తు జరిపి, అణుబాంబు లాంటి ఆధారాలను గుర్తించామని, ఆ బాంబు పేలిన రోజు ఎన్నికల సంఘం దాక్కోవడానికి కూడా అవకాశం ఉండదని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తీవ్రంగా మండిపడ్డారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను చేపట్టారు. అనంతరం ముసాయిదా ఓటరు జాబితాను ఈసీ ఈరోజు విడుదల చేసింది. ఈ ప్రక్రియను రాహుల్ గాంధీ మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్నారు. తాజాగా, కేంద్ర ఎన్నికల సంఘంపై ఆయన

2లో..

## గొర్రెల స్కాం వెయ్యి కోట్లపైనే

**- ఈడీ అధికారిక ప్రకటన - ఇక అసలు వేట స్టార్ట్ అవుతుందా?**



హైదరాబాద్(ప్రశ్న న్యూస్) తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన గొర్రెల పంపిణీ పథకంలో భారీ ఎత్తున అవినీతి జరిగినట్లు వెలుగులోకి వచ్చింది. ఈ కుంభకోణంలో ఏకంగా రూ. వెయ్యి కోట్లకు పైగా అక్రమాలు జరిగినట్లు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సంచలన ప్రకటన చేసింది. ఈ కేసు మనీలాండరింగ్ కోణంలో విచారించిన ఈడీ అధికారులు, హైదరాబాద్‌లోని 8 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు.

### ఈడీ దర్యాప్తులో షాకింగ్ వివరాలు..

ఈడీ అధికారులు గత ప్రభుత్వంలోని పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ఓఎస్డీ (ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ)గా ఉన్న జి. కల్యాణ్ కుమార్

2లో..

## బనకచర్లపై లోకేష్‌కు సవాల్


- హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు
- బనకచర్ల ప్రాజెక్టు అడ్డుకొని తీరుతామని కామెంట్
- కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని నిలదీత
- రేవంత్ గురుదక్షిణ చెల్లించుకుంటున్నాడని వ్యాఖ్య
- లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని ఆరోపణ

2లో..



# ప్రభుత్వం చేస్తున్న మేలును ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- టీడీపీ శ్రేణులతో సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్
- హాజరైన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, జోనల్ కో-ఆర్డినేటర్లు, రైతు సంఘం నేతలు
- అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకం, 'సుపరిపాలనలో తొలిఅడుగు'పై దిశానిర్దేశం



అమరావతి (ప్రశ్న న్యూస్) ప్రజలకు మంచి చేసే పాలన అందించాల్సిన బాధ్యత తమదైతే, ఆ మంచిని సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ యంత్రాంగానిదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. శుక్రవారం మంత్రులు, టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, జోనల్ కో-ఆర్డినేటర్లు, రైతు సంఘం నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నేడు ప్రారంభం కానున్న 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకం, 'సుపరిపాలనలో తొలిఅడుగు' వంటి అంశాలపై ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. వైసీపీ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని, ప్రజలకు ఆ విషయాలను వివరించాలని సూచించారు.

### అన్నదాత సుఖీభవతో రైతులకు భారీ సాయం

తమ ప్రభుత్వం చెప్పిన హామీలను అమలు చేస్తోందని చంద్రబాబు తెలిపారు. శనివారం నుంచి 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకాన్ని ప్రారంభిస్తున్నామని, దీని ద్వారా అర్హుడైన ప్రతి రైతుకు ఏడాదికి రూ. 20,000 అందిస్తున్నామని

2లో..

## సామాన్యుల్లో సామాన్యుడిగా చంద్రబాబు

**పింఛన్ పంపిణీలో సరికొత్త పంథా**



అమరావతి (ప్రశ్న న్యూస్) రాజకీయ నేతలు ప్రజలతో సన్నిహితంగా ఉండాలనుకుంటారు. అయితే అందరినీ కలవడం సాధ్యం కాదు. కానీ వారితో కలిసి ప్రయాణిస్తున్న ఫీలింగ్ కల్పించడానికి ప్రయత్నించాలి. ఏపీ సీఎం చంద్రబాబునాయుడు అదే చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు జమ్మలమడుగు మండలంలోని గూడెంచెరువు గ్రామంలో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమానికి ఆటోరిక్షాలో వచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు. వుల్సాల అలివెలమ్మ అనే పింఛన్ లబ్దిదారు

2లో..

## రేషన్ కార్డ్స్ రచ్చ

**- మంత్రి పొన్నం వర్సెస్ ఎమ్మెల్సీ దాసోజు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నగరంలోని బంజారా భవన్‌లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగిస్తుండగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ఆయనను అడ్డుకోవడంతో వేదికపై రసాభాసా నెలకొంది. మంత్రి పొన్నం మాట్లాడుతూ "గత కేసీఆర్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్ల పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాతనే గృహ అవసరాలను గుర్తించి కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేపట్టాం"

2లో..

## రాహుల్ గాంధీ చిన్న పిల్లవాడేమీ కాదు

**- కిరణ్ రిజిజు ఫైర్**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారత ఆర్థిక వ్యవస్థపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన 'డెడ్ ఎకానమీ' (నిర్జీవ ఆర్థిక వ్యవస్థ) వ్యాఖ్యలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమర్థించడం రాజకీయ దుమారానికి దారితీసింది. ఈ వ్యాఖ్యలపై అధికార బీజేపీ తీవ్రస్థాయిలో విరుచుకుపడుతుండగా, మరోవైపు సొంత పార్టీ సీనియర్ నేతల నుంచే భిన్నాభిప్రాయాలు వ్యక్తమవడం

2లో..

## ఒక్క ఫొటోతో చెత్త మాయం

**- జీహెచ్ఎంసీ.. వినూత్న ఆలోచన**

GHMC

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నగరం వేగంగా విస్తరిస్తోంది. జనాభా పెరుగుదలతో పాటు నగరంలో చెత్త సమస్య కూడా పెరుగుతోంది. ఎక్కడ పడితే అక్కడ చెత్త పేరుకుపోవడం, చెత్తకుప్పలు నిండిపోవడం వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను తగ్గించడానికి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) అధికారులు వినూత్న మార్గాలను అన్వేషిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రజలకు మరింత చేరువయ్యేలా వాట్సాప్ ద్వారా ఫిర్యాదులు స్వీకరించే సేవలను

2లో..

## నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం షెడ్యూల్ విడుదల

ఆగస్టు 25వ తేదీ వరకు నామినేషన్ ఉపసంహరణకు గడువు ఉంటుంది. సెప్టెంబర్ 9న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. పోలింగ్ పూర్తయిన తర్వాత ఓట్ల లెక్కింపు ఉంటుంది. పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. ఆరోగ్యపరమైన కారణాలతో రాజీనామా చేసినట్లు ఆయన రాష్ట్రపతికి రాసిన లేఖలో పేర్కొన్నారు. 2022 ఆగస్టు 11న ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకు పదవీ కాలం ఉంది. ఆయన రెండేళ్ల ముందే వైదొలిగారు. పార్లమెంటు ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య మొత్తం 786. మెజారిటీకి 394 మంది సభ్యుల మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలం ఉంది. రాజ్యసభలో 129 మంది మద్దతు ఉంది. ఎన్డీయేకు 422 మంది, విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు.

## రాజధాని నగరంలో సిగరెట్ తాగకుండానే లంగ్ క్యాన్సర్

వాయు కాలుష్యం కారణంగా కూడా ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు గురవుతున్నారని నివేదికలు చెబుతున్నాయి. వైద్య నిపుణుల ప్రకారం, గతంతో పోలిస్తే పొగతాగని వారిలో కూడా లంగ్ క్యాన్సర్ కేసులు గణనీయంగా పెరిగాయి. దీనికి ప్రధాన కారణం నగరంలోని ప్రమాదకరమైన వాయు కాలుష్యమే. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) ప్రమాణాల ప్రకారం, గాలిలో కాలుష్య కణాల (పీఎమ్ 2.5) స్థాయి చాలా ఎక్కువగా ఉంది. ఈ సూక్ష్మ కణాలు శ్వాస తీసుకున్నప్పుడు నేరుగా ఊపిరితిత్తుల్లోకి ప్రవేశించి, వాటి కణజాలంపై హానికరమైన ప్రభావాన్ని చూపుతాయి. ఈ కణాలు ఊపిరితిత్తుల కణాలను దెబ్బతీయడం వల్ల కాలక్రమేణా క్యాన్సర్‌గా మారే అవకాశం ఉంది.

## జులైలో రూ. 1.96 లక్షల కోట్ల జీఎస్టీ వసూళ్లు

ఇటీవలి నెలలతో పోలిస్తే వృద్ధి కాస్త తక్కువగా ఉంది. 2025 ఏప్రిల్–జులై మధ్య జీఎస్టీ వసూళు రూ. 8.18 లక్షల కోట్లుగా ఉన్నాయి. గత ఏడాది రూ. 7.39 లక్షల కోట్లతో పోలిస్తే 10.7 శాతం పెరిగాయి. జులైలో సెంట్రల్ జీఎస్టీ రూ. 35,470 కోట్లు, స్టేట్ జీఎస్టీ రూ. 44,059 కోట్లు, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ రూ. 1,03,536 కోట్లు, సెస్ రూ. 12,670 కోట్లు వసూలయ్యాయి.జులైలో జీఎస్టీ వసూళ్లు రూ. 1.8 లక్షల కోట్లకు పైగా ఉన్నప్పటికీ, ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో సగటు రూ. 2.1 లక్షల కోట్లతో పోలిస్తే తక్కువ. ఏప్రిల్‌లో రూ. 2.37 లక్షల కోట్లు, మేలో రూ. 2.01 లక్షల కోట్లు వసూలయ్యాయి. రీఫండ్‌ల తర్వాత జులై నికర జీఎస్టీ ఆదాయం రూ. 1,68,588 కోట్లుగా ఉంది, గత ఏడాదితో పోలిస్తే 1.7 శాతం మాత్రమే పెరిగింది. రీఫండ్‌లు రూ. 27,147 కోట్లకు పెరగడం దీనికి కారణం. ఏప్రిల్–జులైలో నికర జీఎస్టీ ఆదాయం 8.4 శాతం పెరిగి రూ. 7.11 లక్షల కోట్లకు చేరింది.రాష్ట్రాల వారీగా త్రిపురా 41 శాతం, మేఘాలయ 26 శాతం వృద్ధి సాధించాయి. మధ్యప్రదేశ్ 18 శాతం, బీహార్ 16 శాతం, ఆంధ్రప్రదేశ్ 14 శాతం పెరిగాయి. మహారాష్ట్ర రూ. 30,590 కోట్లతో 6 శాతం వృద్ధి నమోదు చేసింది. కర్ణాటక 7 శాతం, తమిళనాడు 8 శాతం, గుజరాత్ 3 శాతం పెరిగాయి. మణిపూర్‌లో 36 శాతం, మిజోరంలో 21 శాతం వసూళ్లు తగ్గాయి.జులైలో తయారీ రంగం 16 నెలల గరిష్ఠ స్థాయికి చేరి ఆర్థిక గతిని బలపరిచింది.

## జర్నలిస్ట్ అన్న పదానికి అర్థం లేకుండా పోతుంది

అనే పదానికి అర్థం లేకుండా పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం జర్నలిజంలో వచ్చిన వింత పోకడలకు తోడు వాటికి రాజకీయ పార్టీలు కూడా తోడు అయ్యాయని, చివరకు వ్యవస్థలను నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిజం ముసుగులో ఉన్న కొందరు కొన్ని రాజకీయ పార్టీల పత్రికల కోసం పని చేస్తున్న తీరును ప్రజలు నిశితంగా గమనించాలని ఆయన అన్నారు. నిజమైన జర్నలిస్టులు సెమినార్లు నిర్వహించి జర్నలిస్ట్ అనే పదానికి అర్థం చెప్పాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. గతంలో ప్రెస్మీట్ లు నిర్వహించినప్పుడు తాము చాలా జాగ్రత్తగా మాట్లాడే వాళ్ళమని, సదరు సబ్జెక్టుపై జర్నలిస్టుల నుంచి వివరాలు తీసుకునే వాళ్ళమని గుర్తు చేశారు. ఈరోజు అటువంటి వ్యవస్థ లేదన్నారు. ఈరోజుల్లో ఎవరు పడితే వాడే జర్నలిస్టు అని చెప్పుకుంటున్నాడు అని మండిపడిన రేవంత్ రెడ్డి, అఆ, ఇ ఈ లు రానోడు కూడా జర్నలిస్ట్ అని చెప్పుకుంటూ ఇంటి పేరు లెక్క తోక తగిలించుకుంటున్నారు అని మండిపడ్డారు. అలాంటి ఫేక్ జర్నలిస్టులను వేరు చేయాల్సిన అవసరం ఉందని, ఈ విషయాన్ని నిజమైన జర్నలిస్టులు అందరూ గుర్తించి ఫేక్ జర్నలిస్టులకు చెక్ పెట్టాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి . ఇక స్వాతంత్ర పోరాటంలో దేశ ప్రజలను ఏ కవి తాటి పైకి తీసుకురావడానికి నడు పత్రికలు ఉపయోగపడ్డాయని, కానీ ప్రస్తుతం ఆయా మీడియా సంస్థలు తమ విశ్వసనీయతను కోల్పోతున్నాయి అని, అటువంటి పరిస్థితి వచ్చిందని ఆయన అన్నారు.

## సొంత దర్యాప్తులో ఆటంబాంబు లాంటి ఆధారాలు గుర్తించాం

మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించారు. దానిని రుజువు చేయడానికి తమ వద్ద అణుబాంబు వంటి ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు.రాష్ట్ర స్థాయి నుంచి ఓట్ల దొంగతనం జరుగుతోందని ఎప్పటి నుంచో అనుమానిస్తున్నామని, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్‌సభ ఎన్నికల్లో కూడా అక్రమాలు జరిగాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. కోట్లాది మంది కొత్త ఓటర్లను అదనంగా చేరుస్తున్నారని ఆయన అన్నారు. ఇది దేశద్రోహం కంటే తక్కువేమీ కాదని ఆయన వ్యాఖ్యానించారు. దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఏ ఒక్కరినీ వదిలి పెట్టేది లేదని వ్యాఖ్యానించారు. అధికారులు రిటైర్ అయినా వదిలి పెట్టేది లేదని తేల్చి చెప్పారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలను ఈసీ ఖండించింది. నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, ఇలా రోజూ వచ్చే బెదిరింపులను తాము పట్టించుకోబోమని తెలిపారు. రాహుల్ గాంధీ వంటి నేతల బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని తమ అధికారులకు స్పష్టం చేశామని ఈసీ పేర్కొంది. పారదర్శకంగా పనిచేస్తూ ఆరోపణలను విస్మరించాలని సూచించింది.

## ప్రభుత్వం చేస్తున్న మేలును ప్రజల్లోకి తీసుకెళ్లాలి

చెప్పారు. మొదటి విడతగా, రాష్ట్ర వాటా రూ. 5,000, కేంద్రం వాటా రూ. 2,000 కలిపి మొత్తం రూ. 7,000 జమ చేస్తామని తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని, దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 2,342.92 కోట్లు విడుదల చేసిందని వివరించారు. అర్హులైన రైతుల పేర్లు లబ్ధిదారుల జాబితాలో ఉండేలా ఎమ్మెల్యేలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఒకవేళ ఎవరైనా అర్హులు మిగిలిపోతే, 155251 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. రైతులకు ప్రభుత్వం చేస్తున్న ఈ మేలును పార్టీ యంత్రాంగం ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. గత ప్రభుత్వం రైతులకు అరకొర సంక్షేమం చేసిందని, పంటల బీమాకు ప్రీమియం చెల్లించకుండా రైతులను నిరాశపరిచిందని విమర్శించారు.

### సంక్షేమం రెండింతలు, ఆనందం రెండింతలు

గత ప్రభుత్వంతో పోలిస్తే, తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలను రెండింతలు అందిస్తోందని చంద్రబాబు తెలిపారు. ఈ నెలలోనే సూపర్ సిక్స్ లోని రెండు హామీలను నెరవేరుస్తున్నామని చెప్పారు. శనివారం అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేయడంతో పాటు, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేయనున్నట్లు ప్రకటించారు. వృద్ధులు, వితంతువులకు నెలకు రూ. 4,000, దివ్యాంగులకు రూ. 6,000, మంచానికే పరిమితమైన వారికి రూ. 15,000 పింఛను ఇస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రద్దు చేసిన అన్న క్యాంటీన్లను పునరుద్ధరించామని, ఇచ్చిన మాట ప్రకారం ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం చేసే మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సింది పార్టీ కార్యకర్తలేనని, నిత్యం ప్రజల్లో ఉండాలని ప్రజాప్రతినిధులకు సూచించారు.

### వైసీపీ కుట్రలను ప్రజలకు వివరించండి

కూటమి ప్రభుత్వం సంక్షేమం చేస్తుంటే, కొందరు ఓర్చుకోలేకపోతున్నారని చంద్రబాబు విమర్శించారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, ఇప్పుడు కూడా కుట్రలు పన్నుతూ అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు. ఈ కుట్రల వల్ల రాష్ట్రానికి, ప్రజలకు ఎలాంటి నష్టం జరుగుతుందో ప్రజలకు వివరించాలని పార్టీ నాయకులను కోరారు. 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా కోటి కుటుంబాలను కలవడమే కాకుండా, వారి మనసులను కూడా గెలుచుకోవాలని సీఎం సూచించారు. గతంలో మంచిని చెప్పుకోవడంలో విఫలమయ్యామని, ఇప్పుడు అలా జరగకూడదని స్పష్టం చేశారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరినీ గుర్తిస్తున్నామని, వారికి నామినేటెడ్ పదవులు ఇస్తున్నామని చెప్పారు. పార్టీ కార్యకర్తలే ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానకర్త అని, వారే ప్రజల మనసు గెలుచుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## రేషన్ కార్డ్స్ రచ్చ

అంటూ విమర్శలు గుప్పించారు.ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "కేసీఆర్ హయాంలోనే 6 లక్షల రేషన్ కార్డులు జారీయ్యాయి. ఈ మాటలు వాస్తవానికి విరుద్ధం," అంటూ దాసోజు శ్రవణ్ బదులిచ్చారు. ఆయనతో పాటు అక్కడున్న బీఆర్ఎస్ కార్పొరేటర్లు కూడా వేదికపైకి వెళ్లి సమస్యలు వివరిస్తామంటూ ప్రయత్నించారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ నేతలు, కార్పొరేటర్లు సైతం వేదిక పైకి వెళ్లేందుకు ప్రయత్నం చేశారు. దీంతో గందరగోళం చోటు చేసుకోగా మంత్రి పొన్నం, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఇద్దరూ బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రభుత్వ కార్యక్రమం ఇక్కడ మీ తమాషాలకు చోటు లేదు" అంటూ దానం నాగేందర్ తీవ్రంగా స్పందించారు. అంతే కాకుండా బీఆర్ఎస్ కార్పొరేటర్ల ప్రవర్తన పట్ల కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## బనకచర్లపై లోకేష్‌కు సవాల్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) గోదావరిపై బనకచర్ల కట్టి తీరుతామని ఏపీ మంత్రి నారా లోకేష్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ మాజీ మంత్రి హరీష్ తీవ్రంగా స్పందించారు. లోకేష్ చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్ ఎందుకు స్పందించడం లేదని హరీశ్ సూటిగా ప్రశ్నించారు. లోకేష్ కేంద్రం , రేవంత్ బలం చూసుకుని మాట్లాడుతున్నారు.. ఆయన అలా మాట్లాడినా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించలేదన్నారు. సీఎం, మంత్రులు ఎవరూ కూడా ఖండించలేదని ఎందుకు రాష్ట్ర సర్కారు నోరు మూసుకొని ఉందని ప్రశ్నించారు. మేము కడితే ఎవరు ఆపుతారో చూస్తామని లోకేష్ అంటుంటే బనకచర్ల కట్టట్లేదని రేవంత్ రెడ్డి అంటున్నారంటూ హరీష్ రావు పేర్కొన్నారు. దీనిపై ఎవరూ స్పందించడం లేదంటే కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ లోపాయికారి ఒప్పందం చేసుకున్నట్లు అర్థమవుతోందని ఆయన అన్నారు. సీఎస్ బనకచర్ల అంశం మీటింగ్ ఎజెండాలో ఉంటే సమావేశానికి రాలేమని లేఖ రాస్తే.. మీరేమో ఢిల్లీకి పోయి మొదటి అంశం గోదావరి బనకచర్ల ఉంటే కూడా ఆ సమావేశంలో పాల్గొంటారా అంటూ విమర్శించారు. కమిటీ వేయడానికి కూడా ఒప్పుకున్నారంటూ హరీశ్ మండిపడ్డారు. మీ అండ చూసుకునే బనకచర్లపై లోకేష్ బరి తెగింపు మాటలు మాట్లాడుతున్నారని.. సాగునీటి ప్రాజెక్టులపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం, కేంద్రం, రేవంత్ రెడ్డి మా చేతుల్లో ఉన్నారు కదా అని లోకేష్ ఏది పడితే అది మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. చంద్రబాబు బుల్డోజింగ్ విధానాలకు కాంగ్రెస్, బీజేపీ వంత పాడుతున్నాయని హరీశ్ మండపడ్డారు.రేవంత్ బనకచర్ల కడితే అడ్డుకుంటామని అంటుంటే లోకేష్ కట్టి తీరుతామని అనుమతులు తెస్తామని మాట్లాడుతున్నారని హరీష్ పేర్కొన్నారు. దీనికి రేవంత్ అడ్డుపడటం లేదని హరీష్ అన్నారు. ఈ మాటలను చూస్తుంటే రేవంత్ ఇప్పటికే గురుదక్షిణ చెల్లించుకునే పనిలో ఉన్నాడని అర్థమవుతోందంటూ హరీశ్ ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతులు లేవని లోకేష్ అంటున్నారని ఈ క్రమంలో అన్ని అనుమతులు కాళేశ్వరం ప్రాజెక్టుకు ఉన్నాయని హరీశ్ రావు స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును టీడీపీ అడ్డుకోలేదని లోకేశ్ అంటున్నాడని లోకేష్ మీకు తెలియకుంటే మీ నాన్నను అడగాలంటూ సూచించారు. కాళేశ్వరంను అడ్డుకున్నారా లేదా తెలుసుకోవాలన్నారు. కాళేశ్వరం అడ్డుకోవడానికి మీ నాన్న(చంద్రబాబు) కేంద్రానికి ఏడు ఉత్తరాలు రాశారని మాజీ మంత్రి హరీశ్ రావు చెప్పుకొచ్చారు.

## ఒక్క ఫొటోతో చెత్త మాయం

ప్రారంభించారు.

### మీ జీహెచ్‌ఎంసీ ఇప్పుడు వాట్సాప్‌లో..

"మై జీహెచ్‌ఎంసీ ఈజ్ నౌ ఆన్ వాట్సాప్ " అంటూ జీహెచ్‌ఎంసీ అధికారులు సరికొత్త సేవను అందుబాటులోకి తెచ్చారు. దీని ద్వారా నగర ప్రజలు తమ పరిసరాల్లో పేరుకుపోయిన చెత్త, నిర్మాణ వ్యర్థాలు వంటి వాటిపై సులభంగా ఫిర్యాదు చేయవచ్చు.

### ఈ సేవలు దేని కోసం.?

మీ ఇంటి పక్కన లేదా రహదారుల పక్కన నిర్మాణ వ్యర్థాలు పేరుకుపోయి ఉంటే వాటిని ఫొటోలు తీసుకోని ఫిర్యాదు చేయవచ్చు. జీవిపి ((గ్రామ పంచాయతీ)ల్లో చెత్త డబ్బాలు నిండిపోయి, చుట్టూ చెత్త పేరుకుపోతే వాటిని కూడా ఫొటోలు తీసి పంపించవచ్చు.

### ఫిర్యాదు చేయడం ఎలా.?

మీరు చేయాల్సిందల్లా 81259 66586 నంబర్‌కు వాట్సాప్ మెసేజ్ పంపడం. సమస్య ఉన్న ప్రాంతం ఫోటోలు, ఖచ్చితమైన స్థానాన్ని(లొకేషన్) పంపించాలి. వీటి కోసం ఏ అధికారిని గానీ ఆఫీసులకు గానీ వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కొత్త విధానం ద్వారా ప్రజలకు మెరుగైన సూచీ, శుభ్రత లభిస్తుంది. చుట్టు పక్కల ప్రాంతాలు ఎతో క్లీన్‌గా ఉంటాయి. అంతే కాకుండా అధికారులు తక్షణమే స్పందించే అవకాశం ఉంది. సాధారణంగా జీహెచ్‌ఎంసీ అధికారులు నగర పరిశుభ్రత కోసం అనేక పద్ధతులు పాటిస్తుంటారు. ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించడం, రోడ్లను శుభ్రం చేయడం, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా అవగాహన కల్పించడం వంటివి చేస్తుంటారు. అయితే జనాభా పెరిగే కొద్దీ, వ్యర్థాల నిర్వహణ పెద్ద సవాలుగా మారింది. ఎక్కడ చెత్త పేరుకుపోయినా, అది వెంటనే అధికారుల దృష్టికి రాకపోవచ్చు.ఇలాంటి పరిస్థితుల్లో వాట్సాప్ ద్వారా ఫిర్యాదులు స్వీకరించాలనే ఆలోచనను నెటిజన్లు, నగర ప్రజలు సంతోషంగా స్వాగతిస్తున్నారు. ఇది ప్రజలు, అధికారుల మధ్య దూరాన్ని తగ్గించి, సమస్యలను త్వరగా పరిష్కరించడానికి దోహదపడుతుంది. తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రజల భాగస్వామ్యాన్ని కూడా ఈ వ్యవస్థ ప్రోత్సహిస్తుంది. ఈ డిజిటల్ చొరవతో హైదరాబాద్ నగరం మరింత పరిశుభ్రంగా మారే అవకాశం ఉంది. అంతే కాకుండా ఇటీవల హైదరాబాద్ కలెక్టర్ కూడా ఫిర్యాదుల స్వీకరణకు వాట్సాప్ సదుపాయం కల్పించారు. పౌరులు నేరుగా కలెక్టరేట్‌కు వెళ్లకుండానే వాట్సాప్ ద్వారా ఫిర్యాదులు పంపవచ్చు. 7416687878 నంబర్‌కు ఫిర్యాదులు పంపితే, వాటిని స్వీకరించి, ప్రత్యేక పోర్టల్‌లో నమోదు చేస్తారు. ఇలా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో డిజిటల్ విధానంలో ఫిర్యాదులు తీసుకోవడం వల్ల సమస్యల పరిష్కారం అనేది వేగంగా అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

## గొర్రెల స్కాం వెయ్యి కోట్లపైనే

ఇంట్లో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అక్రమాలకు సంబంధించిన కీలక ఆధారాలను సేకరించినట్లు ఈడీ ప్రకటించింది. కల్యాణ్ కుమార్ ఇంట్లో 200కు పైగా బ్యాంకు ఖాతాలకు చెందిన పాస్ బుక్‌లు, చెక్ బుక్‌లు, డెబిట్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే.. 31 మొబైల్ ఫోన్లు, 20 సిమ్ కార్డులను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ బ్యాంక్ ఖాతాలను ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌లో కూడా వాడినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. లబ్ధిదారులకు అందాల్సిన నిధులను ప్రైవేటు వ్యక్తులు తమ సొంత ఖాతాల్లోకి మళ్లించుకున్నారని ఈడీ ప్రకటించింది. అసలు గొర్రెల కొనుగోలు లేదా విక్రయం జరగకుండానే డబ్బులు స్వాహా చేసినట్లు తేలింది. వివిధ ప్రభుత్వ అధికారులకు ముడుపుల రూపంలో అక్రమ చెల్లింపులు జరిగినట్లు సూచించే పత్రాలు కూడా లభ్యమయ్యాయి.కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక కూడా గొర్రెల పంపిణీలో కుంభకోణం జరిగినట్లు గుర్తించింది. మార్చి 2021తో ముగిసిన కాలానికి సంబంధించిన కాగ్ ఆడిట్‌లో పథకం అమలులో అనేక అవకతవకలు వెల్లడయ్యాయి. లబ్ధిదారుల వివరాలను సరిగ్గా నిర్వహించకపోవడం, రవాణా ఇన్వాయిస్ రికార్డులు అసంపూర్ణంగా ఉండటం, నకిలీ వాహన నంబర్లతో కూడిన ఇన్వాయిస్‌కు చెల్లింపులు చేయడం వంటివి గుర్తించారు. చనిపోయిన లేదా ఉనికిలో లేని వ్యక్తుల పేరుతో కూడా గొర్రెల యూనిట్లను కేటాయించినట్లు తేలింది. గత ప్రభుత్వం 2017లో గొర్రెల పంపిణీ పథకాన్ని మొదలుపెట్టింది. రెండు విడతలుగా సుమారు 4.25 లక్షల యూనిట్లను పంపిణీ చేసినట్లు చూపించి, ఇందుకోసం దాదాపు 4 వేల కోట్ల రూపాయలు మంజూరు చేశారు. అయితే కొన్ని యూనిట్లనే పంపిణీ చేసి, ఎక్కువ కొన్నట్లు చూపించడం ద్వారా భారీ అక్రమాలకు పాల్పడ్డారు.ఈ కేసులో అక్రమాలు జరిగాయంటూ గతంలోనే అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు కేసు నమోదు చేసి అప్పట్లోనే 17 మందిని అరెస్టు చేశారు. ఏసీబీ కేసు ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో గతేడాది జూన్‌లో ఈడీ ఈసీఐఆర్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్) నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ఈ కుంభకోణంలో ఎవరి పాత్ర ఎంత, ఇంకా ఎంతమంది అక్రమాలకు పాల్పడ్డారనే విషయంపై దర్యాప్తు కొనసాగిస్తోంది. ఈ కేసు మరింత మంది ఉన్నతాధికారుల మెడకు చుట్టుకునే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

### రాజకీయ నేతల ప్రమేయం బయటకు వస్తుందా.?

ఈడీ ప్రకటన తెలంగాణలో సంచలనం సృష్టించనుంది. వెయ్యి కోట్ల స్కాం అంటే చిన్న విషయం కాదని ఇందులో రాజకీయ నేతల ప్రమేయం ఉంటుందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈడీ తదుపరి దర్యాప్తులో ఈ అంశంపై దృష్టి సారించే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ మంత్రిగా ఉన్నప్పుడు.. ఓఎస్డీగా ఉన్న కల్యాణ్ కుమార్ ఈ స్కాంలో కీలక వ్యక్తిగా ఉన్నారు. ఆయన ఇంట్లో పెద్ద ఎత్తున డబ్బులు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. ఈ కారణంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ కు కొత్త సమస్యలు వస్తాయని భావిస్తున్నారు. ప్రభుత్వం మారినప్పుడు కల్యాణ్ కుమార్ పెద్ద ఎత్తున డాక్యుమెంట్లను తరలిస్తూ దొరికిపోయారు. కొన్ని డాక్యుమెంట్లను ధ్వంసం చేసినట్లుగా గుర్తించారు. ఇప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏసీబీ ద్వారా విచారణ జరుపుతోంది. ఇప్పుడు ఈడీ రంగంలోకి దిగి వెయ్యి కోట్ల స్కాం అని చెప్పడంతో ఏసీబీ కూడా దూకుడుగా దర్యాప్తు నిర్వహించే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నాయి. రాహుల్ గాంధీ చిన్న పిల్లవాడేమీ కాదుకాంగ్రెస్ పార్టీని ఇరకాటంలో పడేసింది. ఈ పరిణామం జాతీయ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ వివాదంపై కాంగ్రెస్ సీనియర్ నేతలు శశి థరూర్, రాజీవ్ శుక్లా స్పందిస్తూ.. రాహుల్ గాంధీ అభిప్రాయంతో తాము ఏకీభవించడం లేదని స్పష్టం చేశారు. భారత ఆర్థిక వ్యవస్థ బలహీనంగా లేదని, ట్రంప్ చేసిన వ్యాఖ్యలు వాస్తవదూరమని వారు పేర్కొన్నారు. సొంత పార్టీ నేతలే రాహుల్ వైఖరిని బహిరంగంగా తప్పుపట్టడం ఈ వివాదానికి కొత్త కోణాన్ని ఇచ్చింది.ఈ అవకాశాన్ని బీజేపీ బలంగా వాడుకుంటోంది. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, రాహుల్ గాంధీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "రాహుల్ గాంధీ చిన్నపిల్లవాడేమీ కాదు. ప్రతిపక్ష నేతగా దేశ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ఆయనపై ఉంది. కానీ ఆయన దేశానికి వ్యతిరేకంగా ప్రమాదకరమైన ఆట ఆడుతున్నారు" అని రిజిజు విమర్శించారు. రాహుల్ చేస్తున్న వ్యాఖ్యలను ఆయన పార్టీలోని సీనియర్లే వ్యతిరేకిస్తున్నారని గుర్తుచేశారు.మరోవైపు, బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ మరింత ఘాటుగా స్పందించారు. "దేశ ఆర్థిక వ్యవస్థ చచ్చిపోలేదు, రాహుల్ గాంధీ విశ్వసనీయత మాత్రమే చచ్చిపోయింది" అంటూ ఎద్దేవా చేశారు. రాహుల్ వ్యాఖ్యలు నిరాధారమైనవని ఆయన కొట్టిపారేశారు. ఈ వివాదం పార్లమెంటును సైతం కుదిపేసింది. తన వ్యాఖ్యలను సమర్థించుకుంటూ, "భారత ఆర్థిక వ్యవస్థ చచ్చిపోయిందన్న విషయం ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు తప్ప దేశంలో అందరికీ తెలుసు" అని రాహుల్ పేర్కొన్నారు. దీనిపై బీజేపీ ఎంపీలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో సభలో గందరగోళం చెలరేగింది.

## సామాన్యుల్లో సామాన్యుడిగా చంద్రబాబు

ఇంటికి స్వయంగా వెళ్లి నెలవారీ పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు అలివేలమ్మ పెద్ద కుమారుడు వేణుగోపాల్‌కు చెందిన చేనేత యంత్రాన్ని పరిశీలించారు. వేణుగోపాల్ తన ఆరేళ్ల కుమారుడు హర్షవర్ధన్‌కు రాష్ట్ర ప్రభుత్వం "తల్లికి వందనం" పథకం ద్వారా లబ్ధి చేకూరినట్లు చంద్రబాబుకు తెలిపారు.అలివేలమ్మ చిన్న కుమారుడు జగదీష్, ఆటోరిక్షా డ్రైవర్, ఆయన ఆటోలోనే చంద్రబాబు ప్రయాణించారు. ఆటో డ్రైవర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గూడెంచెరువులో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో చంద్రబాబు లబ్ధిదారులు, బంగారు కుటుంబాలతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమం పేదల సేవ కోసం ఉద్దేశించినదన్నారు. చంద్రబాబు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద 64 లక్షల మంది లబ్ధిదారులకు రూ. 33,000 కోట్లను డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (టీబీటీ) ద్వారా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద ప్రతి నెలా రూ. 2,750 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. ఎన్నికల హామీ ప్రకారం పింఛన్‌ను రూ. 2,000 నుంచి రూ. 4,000కి పెంచినట్లు చెప్పారు. "అన్నదాత సుఖీభవ" పథకం కింద రైతులకు మొత్తం సొమ్ము ఆగస్టు 2న ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు.జమ్మలమడుగు అభివృద్ధిలో భాగస్వాములైన పారిశ్రామికవేత్తలకు చంద్రబాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గండికోటలో ఒబెరాయ్ హోటల్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. విపక్ష నాయకుడు వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ "రప్ప రప్ప డైలాగులు" చెబుతున్నారని, రక్షణ కల్పించలేదని ఆరోపిస్తున్నారని చంద్రబాబు విమర్శించారు. జగన్ రెడ్డి ప్రజలకు సరైన రక్షణ కల్పించలేకపోయారని, దీనికి విరుద్ధంగా తన ప్రభుత్వం పారదర్శకంగా, ప్రజలకు దగ్గరగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ఆటోరిక్షాలో ప్రయాణించడం ద్వారా సామాన్యుల సమస్యలను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించినట్లు చంద్రబాబు పేర్కొన్నారు. ఆయన ప్రజల మధ్యలో ఉండి, వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడం ద్వారా "ప్రజల మనిషి"గా తనను తాను చూపించుకునే ప్రయత్నం చేస్తున్నారు. గతంలోనూ వివిధ వర్గాల వారితో కలిసి ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అయితే చంద్రబాబు రాజకీయ జిమ్మిక్కులకు చేస్తున్నారని విపక్షాలు విమర్శలు చేస్తున్నాయి.

## గుడుంబా స్థావరాలపై దాడులు




పినపాక,: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ వద్ద కిన్నెరసాని వాగు సమీపంలోని గుడుంబా తయారీ స్థావరాలపై తెలంగాణ, ఆంధ్రా రాష్ట్ర అబ్కారీ, పోలీస్ అధికారులు శుక్రవారం ఉదయం దాడులు నిర్వహించారు. పెద్ద మొత్తంలో సారా, సామాగ్రి ధ్వంసం చేశారు. సరఫరా కేంద్రాలపై నిఘా కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలు గెలవాలి

ఖమ్మం, : ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు శుక్రవారం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో వైరా నియోజకవర్గంలోని 5 మండలాలలో అత్యధిక స్థానాలు కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల పాల్గొన్నారు.

## ఆక్రమణలపై ఆర్డీవోకు వినతిపత్రం

మధిర, : ఖమ్మం ధంసలాపురం రెవెన్యూ అల్లీపురం గ్రామంలో భూ ఆక్రమణలపై రైతులు ఆర్డీఓకు రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. రెండేళ్లుగా గ్రామ శివారులో ఉన్న డొంకలు, వాగులపై కొంతమంది వ్యక్తులు అక్రమంగా కంచె వేసి, రైతులకు దార్లు లేకుండా ఆక్రమిస్తున్నారని, గ్రామంలోని డ్రెయినేజీ మార్గాలను కూడా కబ్జా చేశారన్నారు. కనీసం మనుషులు వెళ్లేందుకు వీలు లేకుండా చేశారని, ఆక్రమదారులపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు బొంతు రాంబాబు, మీరాసాహెబ్, గోవింద్, మంగయ్య, తిరుపమ్మ, వెంకయ్య, రాములు, తదితరులు ఉన్నారు.

## సరిపడా నిధులు విడుదల చేయాలి

వైరా, : సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని సవరిస్తూ మంత్రివర్గం ఆమోదించిన నేపథ్యాన సరిపడా నిధులు విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు శుక్రవారం డిమాండ్ చేశారు. ఖమ్మంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు వ్యయం సవరించిన అంచనాల ప్రకారం రూ. 19, 325 కోట్లకు చేరగా, సరిపడా బడ్జెట్ కేటాయించి నిధులు ఎప్పటి కప్పుడు విడుదల చేయాలన్నారు. ఎస్కే. మీరా, గోవిందరావు, వెంకయ్య, వెంకట్రావు పాల్గొన్నారు.

### మాట్లాడే ముందు మీ స్థాయి ఏంటో

## తెలుకోని మాట్లాడాలి

పాలకుర్తి,: జనగామ జిల్లా పాలకుర్తిలో జరిగిన మీడియా సమావేశంలో మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ మాట్లాడుతూ టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డిని విమర్శించే స్థాయి మీకు లేదని శుక్రవారం అన్నారు. ఆమెను జడ్పీటీసీగా నిలబడమని అడిగే ముందు, మీ ఎర్రబెల్లి ఎక్కడ నుంచి పోటీ చేస్తాడో తెలుసుకోండని పరోక్షంగా ప్రశ్నించారు.

## పంచాయతీరాజ్ డైరెక్టర్ గా నారాయణ రెడ్డి

మహబూబాబాద్, : రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గా చల్లా నారాయణ రెడ్డి నియమిస్తున్నట్లు శుక్రవారం పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ప్రకటించారు. మహబుబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం కోనాపురం గ్రామానికి చెందిన నారాయణ రెడ్డి మొదటి నుండి పా కి పలు రకాలుగా సేవలు అందించారు. ఆయన సేవలను గుర్తించి పంచాయతీ రాజ్ డైరెక్టర్ గా నియమించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కలకు నారాయణ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రపంచ ఆటో డ్రైవర్ దినోత్సవం

వర్ధన్నపేట, : శుక్రవారం వర్ధన్నపేట నియోజకవర్గం మడికొండ చౌరస్తాలో టిఎడిఎస్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా అబ్బ సాయిలు పాల్గొని కేక్ కట్ చేశారు. యూనియన్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కమిటీ సభ్యులు భవిష్య కార్యాచరణపై చర్చించారు. ప్రభుత్వ పథకాల్లో అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ములుగు,: ములుగు జిల్లా వెంకటాపురం మండలం బీసీ మర్రిగూడెం పరిధిలో శుక్రవారం విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందాడు. బీసీ మర్రిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని శాంతినగర్ పాఠశాలలో ఫ్యాన్ ఫిట్ చేస్తుండగా విద్యుత్ షాక్ కు గురైయ్యాడు.

మృతి చెందిన యువకుడు బీసీ మర్రిగూడెం పంచాయతీ కార్యాలయంలో సిబ్బందిగా పనిచేసే విజయ్ (30) గా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసే విచారణ చేస్తున్నారు.

## గొర్రెలకు ఉచితంగా వ్యాధి నివారణ టీకాలు

నర్సంపేట, : సంగారెడ్డి మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గొర్రెలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పి. ప్రావిణ్య శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గొర్రెలలో వచ్చే నీలి నాలుక వ్యాధి వల్ల గొర్రెల కాపరులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. వాటికి వ్యాధి వ్యాప్తి చెందకుండా ఉండడం కోసం ప్రభుత్వం గొర్రెలకు ఉచితంగా టీకాలు వేస్తున్నదని గొర్రెల పెంపకందారులకు సూచించారు.

# వైయస్ జగన్‌ను అడ్డుకునేందుకు ఇంతగా దిజారిపోవాలా?

**- కూటమి సర్కార్‌పై మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ఫైర్**
**- నెల్లూరులోని వైయస్ఆర్‌సీపీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన అనిల్ కుమార్ యాదవ్**
**- రోడ్లను తవ్వి, బారికేడ్లను అడ్డం పెట్టి ఆటంకాలు - జగన్‌ను కలవనివ్వకుండా జనంను అడ్డుకోగలరా.?-**
**- నోటీసులు, కేసులతో అభిమానులను నిలువరించగలరా. - లాఠీచార్జ్‌తో భయభ్రాంతులకు గురి చేసే యత్నం**
**- ఎన్ని కుట్రలు చేసినా వైయస్ జగన్‌ను ఆపలేరు: - స్పష్టం చేసిన మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్**

**నెల్లూరు:** నెల్లూరులో మాజీ సీఎం వైయస్ జగన్‌ను అడ్డుకునేందుకు చంద్రబాబు నేతృత్వం లోని కూటమి సర్కార్ ఇంతగా దిగజారిపోవాలా అని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ మండిపడ్డారు. నెల్లూరు లోని వైయస్ఆర్‌సీపీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎప్పుడూ చూడని విధంగా రోడ్లను తవ్వి జనంను ఆపాలని ప్రయత్నించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బారికేడ్లు అడ్డం పెట్టి అభిమానులను వైయస్ జగన్‌కు దూరం చేయాలనుకోవడం చంద్రబాబు అవివేకమని అన్నారు. లాఠీచార్జ్‌తో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేందుకు పోలీసులను దుర్మార్గంగా ఉపయోగించుకున్నారని ధ్వజమెత్తారు. ఎన్ని కుట్రలు చేసినా వైయస్ జగన్‌కు ఉన్న ప్రజాధరణను ఆవగింతైనా తగ్గించలేకపోయారని అన్నారు. ఇంకా ఆయనేమన్నారంటే...మా పార్టీ నాయకులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, ప్రసన్నకుమార్ రెడ్డిలను పరామర్శించడానికి మాజీ సీఎం వైయస్ జగన్ నెల్లూరు పర్యటనకు వస్తుంటే కూటమి నాయకులు తట్టుకోలేకపోయారు. ఆంక్షల పేరుతో చివరి వరకు ఆయన పర్యటనను అడ్డుకోవాలని చూశారు. చివరికి అది సాధ్యం కాకపోవడంతో ఆయన కోసం వచ్చే వేలాది మంది అభిమానులను పోలీసులతో బెదిరించి, భయపెట్టి రోడ్ల మీదకు రాకుండా చేయడానికి ఆఖరి క్షణం వరకు ప్రయత్నించారు. హెలిప్యాడ్ దగ్గర, జైలు వద్ద, ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటి వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి విచిత్రమైన ఆంక్షలు సృష్టించి జగన్ పర్యటనకు ప్రజలెవరూ రాలేదని మీడియాలో చూపించే ప్రయత్నం చేసిన కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. వైయస్ జగన్ కోసం వచ్చే వెలకట్టలేని ప్రజాభిమానాన్ని ఎవరికీ ఆపతరం కాదని నెల్లూరు పర్యటనతో మరోసారి నిరూపితమైంది. గత వారం పదిరోజులుగా నెల్లూరు జిల్లాలో పోలీసులు అనుసరించిన వైఖరి చూస్తే ఇక్కడున్న వారందరికీ మనం బ్రిటీష్ పాలనలో ఉన్నామా అనే అనుమానాలు కలుగుతున్నాయి. జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఉన్న ప్రతిపక్ష నేతకు రక్షణ కల్పించడం కోసం కేవలం 10 మంది పోలీసుల భద్రత కల్పించి, ఆయన కోసం వస్తున్న ప్రజలను అడ్డుకోవడానికి దాదాపు 2 వేల మంది పోలీసులను కూటమి ప్రభుత్వం మోహరించింది. నెల్లూరు కార్పొరేషన్, ఓగూరు చుట్టూ వాహనాలు వెళ్లకుండా రోడ్లు తవ్వేసిన దారుణమైన అకృత్యాలకు పాల్పడ్డారు.

### - ప్రజాభిమానంను చూసి భయపడ్డ ప్రభుత్వం:

ప్రభుత్వం పోలీసులతో ఎన్ని ఆటంకాలు కల్పించినా అవన్నీ లెక్కచేయకుండా అభిమానులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. వైయస్ జగన్‌కు ఉన్న ప్రజాభిమానాన్ని చూసి ప్రభుత్వమే భయపడింది. ఈ నేపథ్యంలో పార్టీ కార్యకర్తలపై ఏవైనా కేసులు నమోదైనా భయపడాల్సిన పనిలేదు. వారందరికీ లీగల్ గా పార్టీ అండగా నిలబడుతుంది. వేలాది మంది అభిమానులు వచ్చినప్పుడు జరిగిన తోపులాటలో కానిస్టేబుల్ కింద పడితే దాన్ని కూడా కూటమి నాయకులు రాజకీయం చేస్తున్నారు. ఆ సంఘటనను అడ్డం పెట్టుకుని మా నాయకులు ప్రసన్నకుమార్ రెడ్డి మీద కేసు పెట్టాలని చూస్తున్నారు. ఇలాంటి తాటాకు చప్పుళ్లకు వైయస్సార్సీపీ భయపడేది ప్రసక్తే ఉండదు.

### - విషం చిమ్మడమే ఎల్లో మీడియా పని:

వారం రోజులుగా ఎల్లో మీడియాకు చెందిన ఛానెళ్లు, పేపర్లు నా వ్యక్తిత్వ హననం చేయడమే పనిగా పెట్టుకుని నా మీద అసత్య కథనాలు ప్రసారం చేస్తున్నాయి. మైనింగ్ వ్యవహారంలో కేసులు ఎదుర్కొంటున్న శ్రీకాంత్ రెడ్డి నేను కలిసి క్వార్ట్జ్ మైనింగ్ చేసి కొన్ని ఆస్తులు కూడబెట్టామని, ఆ విధంగా శ్రీకాంత్‌రెడ్డి వాంగ్మూలం ఇచ్చాడని పేపర్లలో అసత్య కథనాలు రాయిస్తున్నారు. నిజానికి తాను ఆ వాంగ్మూలం ఇవ్వలేదని, పోలీసులు తనతో బలవంతంగా సంతకం చేయించుకున్నారని శ్రీకాంత్ రెడ్డి జడ్జి ముందు వాంగ్మూలం ఇచ్చారు. అక్రమ మైనింగ్ చేసి ఆస్తులు కూడబెట్టానని రాస్తున్న ఇవే పేపర్లు, గతంలో నేను రెడ్లకు వ్యతిరేకమని, కాకాణి గోవర్ధన్‌రెడ్డితో నాకు పడటం లేదని, అనిల్‌కి వ్యతిరేకంగా వాళ్లంతా ఒక్కటయ్యారని కూడా కథనాలు రాశారు. ఇప్పుడు ఇవే ఛానెళ్లు నేను, కాకాణి కలిసి ఒక డీల్ చేశామని రాస్తున్నాయి.

మంత్రిగా అయిన కొత్తలో తప్ప, గడిచిన అయిదేళ్లుగా నేను ఏనాడూ కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఇంటి గడప తొక్కలేదు. మా మధ్య మనస్పర్థలు సృష్టించి దూరం చేసిన వారే, ఈరోజు పార్టీ మారి మేమిద్దరం ఒక్కటిగా డీల్స్ చేశామని పత్రికల్లో ఆధారాల్లేకుండా అసత్య వార్తలు రాయిస్తున్నారు. నాపైన తప్పుడు కథనాలు రాస్తున్న వారికి సవాల్ చేస్తున్నాను. నా ఆస్తులపై ఎలాంటి విచారణకైనా సిద్ధం. దీనిపై సీఎం చంద్రబాబుకు కూడా లేక రాసేందుకు సిద్ధం. వైయస్ఆర్‌సీపీలో ఉండి, ఎన్నికల్లో తెలుగుదేశంలో చేరిన ఆ దంపతులే నాపైన కక్షతో తప్పుడు కేసుల్లో ఇరికించేందుకు కుట్రలు చేస్తున్నారు.

## నేడు మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మి చెక్కులపంపిణీ

**-308 సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేయించి అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబు**



**మంథని** మంథని నియోజకవర్గ పరిధిలోని పెద్దపల్లి జిల్లాలోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్ పూర్, పాలకుర్తి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం, మల్హర్, మహాముత్తారం, మహదేవ్ పూర్, పలిమెల మరియు ఇతర మండలాలకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 308 చెక్కులకు గాను 1 కోటి 8 లక్షల 46 వేల రూపాయలను తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంజూరు చేయించారు. శనివారం దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారి చేతుల మీద రేపు ఉదయం 11 గంటలకు మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురిలో గల ఆర్ఆర్ గార్డెన్స్ లో ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు,14మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయనున్నారు. మంథని మండలానికి సీఎంఆర్ఎఫ్ 74 చెక్కులు, ముత్తారం మండలానికి సీఎంఆర్ఎఫ్ 40 చెక్కులు. రామగిరి మండలానికి సీఎంఆర్ఎఫ్ 38 చెక్కులు, కమాన్ పూర్ మండలానికి సీఎంఆర్ఎఫ్ 25 చెక్కులు, పాలకుర్తి మండలానికి – సీఎంఆర్ఎఫ్ 08 చెక్కులు, కాటారం మండలానికి సీఎంఆర్ఎఫ్ 27 చెక్కులు,మహాముత్తారం మండలానికి సీఎంఆర్ఎఫ్ 20 చెక్కులు, మహదేవ్ పూర్ మండలానికి సీఎంఆర్ఎఫ్ 18 చెక్కులు, మల్హర్ రావు మండలానికి సీఎంఆర్ఎఫ్ 35 చెక్కులు, పలిమెల మండలానికి సీఎంఆర్ఎఫ్ 2 చెక్కులు, ఇతర మండలాలకు సంబంధించి సీఎంఆర్ఎఫ్ 21 చెక్కులను మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేయించారు. మంథని నియోజకవర్గంలోని ప్రజలు పలు ఆస్పత్రిలలో అనారోగ్యంతో చికిత్స పొంది సహాయం కొరకు మంత్రి క్యాంప్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారికి ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వీరికి ప్రభుత్వం నుండి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేపించి అండగా నిలిచారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి ఎంపీపీ వీరనారాయణరెడ్డి రాజీనామా..



**బ్రహ్మంగారిమఠం** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి బ్రహ్మంగారిమఠం మండల పరిషత్ అధ్యక్షుడు చిలేఖాంపల్లి వీరనారాయణరెడ్డి శుక్రవారం రాజీనామా చేశారు ఆయన చేసిన రాజీనామా పత్రాన్ని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డికు, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ రఘు రామ్ రెడ్డిలకు పంపించారు. ఆ రాజీనామా పత్రాన్ని ఆమోదించాలని బ్రహ్మంగారిమఠం ఎంపీపీ వీరనారాయణరెడ్డి కోరారు..కొన్ని అనివార్య కారణాలవల్ల తాను రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు..

## శ్రీ ఈశ్వరీదేవి మఠానికి పది లక్షల చెక్కును అందజేసిన టిటిడి యువనేత కానాల మల్లికార్జున్ రెడ్డి..



**బ్రహ్మంగారిమఠం** ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలోని సాక్షాత్తు పరమేశ్వరి స్వరూపిణి అయిన జగన్మాత శ్రీ ఈశ్వరీ మహాదేవి మఠం ఆలయ పునర్నిర్మాణానికి పది లక్షల రూపాయల విరాళాన్ని ఇస్తామని చెప్పిన మేరకు ఆమొత్తాన్ని టీడీపీ మండల యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి బుధవారం అందజేశారు. వివరాల్లోకి వెలితే కడప జిల్లా బ్రహ్మంగారిమఠంలో వెలసినటువంటి జగన్మాత శ్రీ ఈశ్వరీదేవి మఠం ఆలయ పునర్నిర్మాణానికి బుధవారం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్,బి.మఠం టీడీపీ మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి సమక్షంలో శ్రీఈశ్వరీదేవి మఠం ఆలయ మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీర శివకుమారస్వాములవారికి,ఆలయ కార్య నిర్వాహక అధికారి బి.వీ.జగన్ మోహన్ రెడ్డి గారి సమక్షంలో బ్రహ్మం గారిమఠం మండల డి. అగ్రహారం గ్రామ వాస్తవ్యులు టీడీపీ మండల యువనాయకులు కానాల మల్లి కార్జున రెడ్డి,వారి ధర్మ పత్ని శ్రీమతి కానాల మాధవీరెడ్డి ల చేతుల మీదుగా పది లక్షల రూపాయల విరాళాన్ని అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ మఠాధిపతులు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ను మరియు టిడిపి మండల యువ నాయకులు కానాల మల్లికార్జునరెడ్డిని వారి సతీమణి కానాల మాధవీరెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ అటాధిపతి శ్రీ శ్రీ శ్రీ శివ కుమార్ స్వాములవారులు మాట్లాడుతూ ఈశ్వరి దేవి మఠం నిర్మాణానికి గాను ఎంతమంది భక్తులు ముందుకు వచ్చి విరాళాలు అందజేసి తద్వారా అమ్మవారి ఆలయం పునర్ నిర్మాణంలో పాలు పంచుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు నాగయ్య, లగసాని గంగరాజు,మస్తాన్,గుజ్జు రామాంజనేయులు,పుట్టాల శివ యాదవ్,యర్ర నాగు ఓబయ్య,నాగిపోగు మధు తదితరులు పాల్గొన్నారు.

## కోతిరాళ్ల గ్రామంలో 3 డెంగ్యూ కేసులు నమోదు



**పత్తికొండ** పత్తికొండ మండలం కోతి రాళ్ల గ్రామంలో రెండు డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసులు కోతి రాళ్ల గ్రామానికి చెందిన వినోద్ (8) అరవింద్ (7) కు నమోదు అయ్యాయి. దీంతో గ్రామం ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నారు. గ్రామం లో ఎక్కడ చూసినా మురుగునీరు నిల్వ ఉండటంతో పాటు దోమల బెడద అధికంగా ఉందని దోమల నివారణకు మున్సిపాలిటీ అధికారులు ఫాగింగ్ చేయడం లేదని వెంటనే దోమల నివారణ చేపట్టి డెంగ్యూ భారీ నుంచి కాపాడాలని సంబంధిత అధికారులను ప్రజలు కోరుతున్నారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి సబితా ఎమ్మెల్యే...



**మైదుకూరు** మైదుకూరు మున్సిపాలిటీ 14వ వార్డులో పెన్షన్ల ను జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత , మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. మైదుకూరు మున్సిపాలిటీలో ఇన్చార్జి మంత్రి సవితమ్మ గారి చేతుల మీదులుగా పెన్షన్ అందించడం సంతోషంగా ఉందన్నారు.

ప్రస్తుతం మైదుకూరు లో 35 వేల పెన్షన్లు ఇస్తున్నామన్నారు. కొత్తగా మైదుకూరు కు 606 నూతన పెన్షన్లు మంజూరు అయ్యాయన్నారు. 4000 రూపాయల పెన్షన్ ఇచ్చే చరిత్ర దేశంలో లేదన్నారు. వైసిపి ప్రభుత్వం లో అర్హత లేని వారికి పెన్షన్ ఇచ్చారన్నారు.. అర్హత లేని వారిని మాత్రమే పెన్షన్లు తీసివేశాం , అది మాజీ శాసనసభ్యుడు గమనించాలన్నారు. పెన్షన్లు ఇవ్వడం లేదన్నది కరెక్ట్ కాదు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇస్తా మన్నారు. జిల్లా పరిషత్ హై స్కూల్ దగ్గర ఒక రూము బాడుగకు ఇచ్చారు.. యాక్షన్ లో తీసుకున్న రూము లో చాపలు, చికెన్ వంటివి అమ్మడం ఏంటని ఆయన ప్రశ్నిం చారు.

పక్కనే స్కూలు ఉండటం వల్ల చాలా ఇబ్బంది ఉందన్నారు. వారిపై మాకు కక్ష్యలేద న్నారు. ఇదమడక వద్ద రోడ్లో డాబాను తీసేస్తే విమర్శిస్తున్నారు.. ఆ డాబా వద్ద ఎంతోమంది చనిపోయారన్నారు. మేము ఎవరి కడుపు కొట్టము, కక్ష్య సాధింపు చేయమని ఎమ్మెల్యే తెలిపారు. అభివృద్ధి చేస్తున్నము సలహాలు ఇవ్వండి. మరింత అభివృద్ధి చేస్తామని శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు.. మైదుకూరు అభివృద్ధికి సీఎం చంద్రబాబు ?220 కోట్లు హామీ ఇచ్చారు. 100 కోట్లు శాంక్షన్ ప్రాసెస్ జరుగుతున్నాయన్నారు..కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి చేస్తాం తప్ప కక్ష్య సాధింపు మా ఆలోచన లేదన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర, టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాసరి బాబు, మాజీ మండలాధ్యక్షుడు మున్సిపల్ చైర్మన్ చంద్ర, కటారి కృష్ణ ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నైపుణ్య యువతకు పుట్టినిల్లు రాయలసీమ

**- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**కడప :** రాయాలసీమ అంటే ఫ్యాక్షన్ కు పుట్టినిల్లు కాదని, రాయలసీమ అంటే.. నైపుణ్య విలువలకు, పట్టుదల గల యువతకు పుట్టినిల్లు అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రశంశించారు. గురువారం రాత్రి కడప వైఎస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియంలో.. రాయల్స్ ఆఫ్ రాయలసీమ (ఖీంఖీ) క్రికెట్ టీమ్ లోగో లాంచింగ్ కార్యక్రమానికి జిల్లా. కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ముఖ్య అతిథిగా హాజరరై.. ఆయన చేతుల మీదుగా లోగోను, థీమ్ సాంగ్ వీడియోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆగస్టు 8 నుండి 23వ తేదీ వరకు విశాఖలో జరిగే ఏపీఎల్ క్రికెట్ మ్యాచ్ లో పాల్గొనే.. రాయలసీమ క్రికెట్ టీమ్ కు సంబంధించి రాయల్స్ ఆఫ్ రాయలసీమ అనే పేరుతో.. అక్షర ఎంటర్ప్రైస్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ ఫ్రాంచీస్ ప్రాతినిత్యం వహిస్తోందన్నారు. నలుగురు ఐపీఎల్ క్రీడలకు ఎంపికైన నలుగురు క్రీడాకారులతో కలిసి ఒక టీమ్ ఈ రోజు ఒక రాష్ట్ర స్థాయి మ్యాచ్ లో పాల్గొంటున్న అందుకు అభినందనీయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగానికి అత్యంత ప్రధాన్యతనునిస్తూ.. క్రీడాలకు అత్యంత ప్రాధాన్యతను ఎంతో మంది క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు ఇలాంటి క్రికెట్ స్టేడియాలను, క్రీడా పాఠశాలలను అభివృద్ధి చేస్తోందన్నారు.

గతంలో రాయలసీమ అంటే.. సినిమాల్లో చూపినట్లు కాకుండా... పౌరుషానికి, పట్టుదలకు పుట్టినిల్లు అని గుర్తు చేశారు. రాయలసీమలో ఇలాంటి క్రికెట్ స్టేడియం వుండటం అదికూడా కడపలో ఉండటం మన జిల్లా యువతకే కాకుండా రాయల సీమ యువ క్రీడాకారులకు సువర్ణ అవకాశం అన్నారు. రాయలసీమ ప్రాంతాల యువతకు అవకాశాల కొరత తప్ప.. టాలెంట్ లో ఏ మాత్రం కొరత లేదన్నారు. విశాఖలో జరిగే ఏపీఎల్ మ్యాచ్ లో రాయల్స్ ఆఫ్ రాయలసీమ టీమ్ ఖచ్చితంగా విజయ ఢంకా మోగిస్తుందనే ఆశాభావాన్ని జిల్లా కలెక్టర్ వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో.. జిల్లా కలెక్టర్ తోపాటు.. అక్షర ఎంటర్ప్రైస్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ ఫౌండర్ శ్రీధర్, కో. చైర్మన్ రాజారెడ్డి, తెదేపా జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, ఆంధ్ర క్రికెట్ అసోసియోషన్ కడప స్టేడియం చైర్మన్ శ్రావణ్ రాజ్ రెడ్డి, కెఎస్ఆర్ఎం విద్య సంస్థల చైర్మన్ చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), కోచ్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం చేసింది ఏమీ లేదు

**మాజీ ప్రభుత్వ సలహాలు నాగార్జున రెడ్డి**



**పోరుమామిళ్ల** ఈరోజు పోరుమామిళ్ల మండలం గానుగపెంట మరియు ఎస్వి రామాపురం గ్రామపంచాయతీల్లో చంద్రబాబు మేనిఫెస్టో గుర్తుకు చేస్తూ ఒక్క ఏడాది కూటమిపాలనలో ప్రజలకు ఎంత బాకీ పడ్డారు అనే విషయంపై వైఎస్ఆర్సిపి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి గారు మరియు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు వెంగళరెడ్డి .గానుగ పెంట .సర్పంచ్ చిన్నవీరభద్రుడు .మరియు ఎస్ వి రామాపురం సర్పంచ్ బాలయ్య .ఎంపీటీసీ కృష్ణారెడ్డి. వైసీపీ నాయకులు వెంకటయ్య . డాక్టర్ భాష.వెంకటసుబ్బయ్య చిన్న గురయ్యా .సంటయ్య కృష్ణయ్య .రామ లక్ష్మయ్య. కే బాబ. లక్కినేని ఓబయ్య జెకె. నారాయణ .రమణయ్య వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు ఈ సందర్భంగా నాగార్జున్ రెడ్డి గారు మాట్లాడుతూ చంద్రబాబు ఎలక్షన్లకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చకుండా ప్రజలకు మోసం చేసి ఓట్లు వేయించుకొని గెలిచి ఇప్పుడు ఈ ఏడాది పాలనలో ప్రజలను మోసం చేయడం గుర్తు చేసుకుంటూ అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఎంత బాకీ పడ్డారో తెలియజేయడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం. కుంటూ బడింది. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని రైతులకు సంబంధించి అన్ని పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందని గతంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ఎలక్షన్లకు ముందు చెప్పిన ప్రతి ఒక్క హామీని నవరత్నాల కార్యక్రమంలో పూర్తి చేయడం జరిగిందని ఇప్పుడు ఈ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాన్ని ప్రభుత్వ తెలియజేయడమే వైఎస్ఆర్సిపి ముఖ్య ఉద్దేశం అని ఆయన అన్నారు.

## ముఖం చూపించాల్సిందే..!

**హైదరాబాద్** ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు ఇక ముఖ గుర్తింపు ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం ఎఫ్ఆర్ఎస్, హాజరు అమలు చేయాలని విద్యాశాఖ నిర్ణయించింది.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డీఈఓలు ఆయా ఎంఈఓలు, హెచ్ఎంలను ఆదేశించారు. గత ఏడాది ఫిబ్రవరినుంచి రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా టీచర్ల ముఖగుర్తింపు హాజరును అమలు చేస్తున్నారు. అక్కడ విజయవంతం కావడంతో శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా, హనుమకొండ, వరంగల్ జిల్లాల్లోని అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, యూఆర్ఎస్, టీజీఆర్ఈఐఎస్‌లలో అమలు చేయనున్నారు.డీఎస్ఈ ఎఫ్ఆర్ఎస్ యాప్ ద్వారా..ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికే విద్యార్థులకు ముఖ గుర్తింపు హాజరు తీసుకుంటున్నారు. అందుకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ డీఎస్ఈ ఎఫ్ఆర్ఎస్, యాప్‌ను వినియోగిస్తున్నారు. ఇదే యాప్ ద్వారా హెచ్ఎంలు, టీచర్ల, నాన్ టీచింగ్ ఉద్యోగుల ముఖ గుర్తింపు హాజరు అమలుచేయనున్నా రు. హెచ్ఎంలు తమ సెల్‌ఫోన్‌లోని డీఎస్ఈ యాప్‌లో టీచర్ మా డ్యూల్ టీచర్లకు, నాన్‌టీచింగ్ మాడ్యూల్‌లో నాన్‌టీచింగ్ సిబ్బందికి రిజిస్ట్రేషన్ చేయాలి. ఫొటో తీసి వారి వివరాలు, పాఠశాల సమయం తదితర వివరాలు అప్‌లోడ్ చేయాలి. రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక టీచర్లు, నాన్‌టీచింగ్ సిబ్బంది తమతమ సెల్‌ఫోన్లలో సంబంధిత యాప్‌లో ఇక ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ తీసుకోవచ్చు. నేటినుంచి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. జియోట్యాగింగ్‌ను కూడా ఇస్తారు. పాఠశాలలోనే ముఖ గుర్తింపు హాజరు తీసుకోవాల్సి. ఒకవేళ సెలవు పెడితే తప్పనిసరిగా యాప్‌లో రిక్వెస్ట్ పెట్టుకోవాల్సి ఉంటుంది. దీనిపై విద్యాశాఖ ఉన్నతాధికారులు డీఈఓలకు డెమో ఇచ్చినట్లు సమాచారం. విద్యార్థులకు ఇప్పటికే ముఖగుర్తింపు హాజరు తీసుకుంటున్నప్పటికీ కొన్నిపాఠశాలల్లో అమలుచేయటంలేదు. ఇందుకు పలు కారణాలు చూపుతున్నారు.ప్రభుత్వ పాఠశాలల వేళలు ఇలా:పీఎస్‌లు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు, యూపీఎస్‌లు, హైస్కూళ్లు ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటలవరకు పనివేళలున్నాయి. టీచర్లు ఉదయం నిర్దేశించిన సమయం కంటే ముందుగానే, సాయంత్రం విధుల సమయం ముగిశాక అంటే రోజుకు రెండుసార్లు ముఖ గుర్తింపు హాజరు తీసుకోవాల్సింటుంది.ఇప్పటికే కలెక్టర్‌ప్రతీరోజు సమీక్ష:హనుమకొండ జిల్లాలో ఇప్పటికే విద్యార్థులకు తీసుకుంటున్న ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్‌ను కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రతీరోజు సమీక్షిస్తున్నారు. హాజరు తక్కువగా ఉన్న పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నారు. ఇప్పుడు టీచర్ల ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్‌ను సైతం కలెక్టర్ ఏరోజుకారోజు పర్యవేక్షించే అవకాశం ఉంది. మరోవైపు డీఈఓ కార్యాలయాల్లో డ్యాష్‌బోర్డులు ఏర్పాటు చేస్తారు. డీఈఓలు కూడా టీచర్ల అటెండెన్స్‌ను పర్యవేక్షిస్తారు.డుమ్మాకు చెక్‌పడినట్లేనా?విధులకు డుమ్మా కొట్టే కొందరు టీచర్లకు ముఖగుర్తింపు హాజరుతో చెక్‌పడే అవకాశం ఉందని భావిస్తున్నారు. జిల్లా కేంద్రాలనుంచి గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే టీచర్లు కొందరు సక్రమంగా విధులు నిర్వర్తించడంలేదనే ఆరోపణలున్నాయి. ఆలస్యంగా వెళ్లడం, సాయంత్రం నిర్దేశించిన సమయం కంటే ముందే వెళ్లిపోవడంలాంటివి జరుగుతున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రం నుంచి ఇతర జిల్లాలకు రైలు, బస్సుల ద్వారా, గ్రామీణ ప్రాంతాలకు షటిల్ సర్వీస్ చేసే టీచర్లు ఉన్నారు. ఈ ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్‌తో వారికి ఇబ్బందులు తప్పవని భావిస్తున్నారు. డీఈఓలతోపాటు హైదరాబాద్‌లోని రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు ఈ అటెండెన్స్‌పై ప్రతీరోజు పర్యవేక్షిస్తారు.

## శ్రావణ శుక్రవారం సందర్భంగా రాజన్నను దర్శించుకున్న విప్ ఆది సతీమణి వనజ



వేములవాడ, (ప్రశ్న న్యూస్) శ్రావణ మాసం రెండో శుక్రవారం సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సతీమణి వనజ శుక్రవారం శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయాన్ని భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. అనంతరం వారు శ్రీ బద్దిపోచమ్మ, శ్రీ మహాలక్ష్మి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఒడి బియ్యం, చీర సారెలను అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ మండపంలో వేద పండితులు వారికి ఆశీర్వచనాలు అందజేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## రాజన్న ఆలయంలోని పలు విభాగాలను పర్యవేక్షించిన ఈఓ రాధాబాయి



వేములవాడ, (ప్రశ్న న్యూస్) వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి రాధాబాయి శుక్రవారం ఆలయంలోని పలు విభాగాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు ప్రసాద తయారీ విభాగం, ప్రసాద విక్రయ విభాగం, ప్రోటోకాల్ విభాగాలను పరిశీలించిన ఈఓ ప్రసాద తయారీలో వినియోగించే సరుకుల నాణ్యతను పరిశీలించారు. భక్తుల సమాచార కేంద్రంలో రిజిస్టర్ల నిర్వహణ, ప్రసాద విక్రయ విభాగంలో టికెటింగ్ సిస్టం సక్రమంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. భక్తులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, ప్రసాద నాణ్యతకు లోటు లేకుండా చూడాలని, సమయపాలన పాటించాలని ఉద్యోగులను ఈఓ రాధాబాయి ఆదేశించారు.

## వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సత్వర స్పందన

### రూ.4 లక్షల ఎల్వోసి మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్: ఆది శ్రీనివాస్



వేములవాడ, (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ నియోజకవర్గం, వేములవాడ రూరల్ మండలం,చెక్కపల్లి గ్రామానికి చెందిన చందనం రాములు అనే వ్యక్తి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ అత్యవసర చికిత్స అవసరమైందని సమాచారం అందుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ నిమ్స్ ఆసుపత్రి వైద్య సిబ్బందితో చర్చలు జరిపి రాములుకు ప్రత్యేక వైద్య చికిత్స అందించాల్సిందిగా ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వం తరఫున రూ.4 లక్షల ఎల్వోసిని వైద్య ఖర్చుల కోసం మంజూరు చేశారు. ఈ ఆర్థిక సహాయంతో బాధిత కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆంగ్ల భాషా పరిజ్ఞానికి కృషి చేసిన అశోక్ రెడ్డి సేవలు అభినందశనీయం

- మండల విద్యాధికారి : శ్రవణ్ కుమార్
- ఆంగ్ల ఉపాధ్యాయుడు అశోక్ రెడ్డికి ఘన వీడ్కోలు



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సేవలందించిన ఆంగ్ల భాషా ఉపాధ్యాయులు ఎడవెల్లి అశోక్ రెడ్డి శుక్రవారం పదవీ విరమణ సందర్భంగా ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి శ్రవణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జెడ్పీ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కోను భూమయ్య మాట్లాడుతూ, "అశోక్ రెడ్డి వృత్తి నిబద్ధత ఎందరికో ఆదర్శం. ఆయన బోధన విధానం, సమయపాలన, పాఠశాల పట్ల అంకితభావం ప్రశంసనీయం. ఆయన నడవడిక అనేక మందికి మార్గదర్శకంగా నిలిచింది" అన్నారు. అనంతరం మండల విద్యాధికారి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ, "అశోక్ రెడ్డి ఆంగ్ల పరిజ్ఞానం, సేవలు అద్భుతం. ఆయన భవిష్యత్తు జీవితంలో ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు కలగాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షులు గసికంటి శ్రీనివాస్, మండల తహసీల్దార్ నారాయణరెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బొలుగం శ్రీనివాస్, ఉషారాణి, ప్రధానోపాధ్యాయులు జలందర్, నరోత్తమరెడ్డి, కనుకయ్య, శ్రీధర్, సీఆర్పీలు శ్రీనివాస్, తిరుపతి, మమత తదితరులు పాల్గొన్నారు. తన 30 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో సహచర ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- చొప్పదండి ఎమ్మెల్యే
- డాక్టర్ మేడిపల్లి సత్యం
- ఎక్సైజ్ అధికారులతో కలిసి

**ఈతముక్కల నాటిన ఎమ్మెల్యే : సత్యం**





బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలం, మల్కాపూర్ గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో, ఎక్సైజ్ అధికారుల సమక్షంలో చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు డా. మేడిపల్లి సత్యం ఈత మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, ఎక్కువగా చెట్లు నాటితే భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణం అందుతుందని తెలిపారు. మొక్కలు నాటిన తరువాత వాటిని సంరక్షించడం కూడా అంతే ముఖ్యం అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు,ఎక్సైజ్ అధికారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేములవాడలో ఘనంగా ఆటో కార్మిక దినోత్సవం

**ముఖ్య అతిథులుగా : ఎంవిఐ వంశీధర్, టౌన్ సీఐ వీరప్రసాద్ హాజరు**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) ఆటో కార్మికుల దినోత్సవాన్ని శుక్రవారం పురస్కరించుకొని వేములవాడ సబ్ డివిజన్ ఆటో యూనియన్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో తిప్పాపూర్ ఆటో యూనియన్ జంక్షన్ చౌరస్తా వద్ద వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వంశీధర్, వేములవాడ పట్టణ సర్కిల్.ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఆటో కార్మికులతో మాట్లాడి రోడ్డు భద్రత, వాహనాల పత్రాలు సమయానికి పునరుద్ధరించుకోవడం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండడం వంటి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి మద్రిపల్లి రాజు, కార్యదర్శి అక్కనపల్లి శ్రీను, ఎస్కే సాబీర్, ఊళ్లేందుల మల్లేశం, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా ప్రజా ప్రభుత్వం - మేడిపల్లి సత్యం

- మృతుని కుటుంబానికి ప్రభుత్వం పక్షాన రూ.50 వేలు అందజేత



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) చొప్పదండి నియోజకవర్గం, బోయినిపల్లి మండల కేంద్రానికి చెందిన గ్రామ పంచాయతీ సిబ్బంది కొత్తకొండ మల్లేశం మృతిచెందిన నేపథ్యంలో, వారి కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చిన రెండు రోజుల్లోనే రూ.50,000 విలువగల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేసినట్లు చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలబడటం మా ప్రభుత్వ ధ్యేయం" అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## సీజనల్ వ్యాధుల నివారణపై తడగొండ గ్రామస్తులకు అవగాహన

- ఏ ఎన్ ఎం : వసంత



బోయినిపల్లి ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, తడగొండ గ్రామంలో శుక్రవారం సీజనల్ వ్యాధుల నివారణపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఆరోగ్య పరీక్షలు కూడా చేపట్టినట్లు ఏఎన్ఎం వసంత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల వ్యాప్తి అరికట్టేందుకు వ్యాధుల లక్షణాలు, వ్యాప్తి మార్గాలు, నివారణ చర్యలపై సూచనలు చేశామని తెలిపారు.

వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, నీటిని శుభ్రంగా ఉంచుకోవడం, ఆహారపు అలవాట్లలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వసంత, ఆశా వర్కర్లు అనసూయ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## భూత్పూర్ తాసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు.!

దేవరకద్ర, : మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం భూత్పూర్ తాసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు చేపట్టారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ రూ. 4000 డబ్బులు డిమాండ్ చేశారని ఫిర్యాదులు రావడంతో శుక్రవారం ఏసీబీ అధికారులు తాసిల్దార్ కార్యాలయంలో డిఎస్పీ కృష్ణ గౌడ్ విచారణ కొనసాగిస్తున్నారు. మరిన్ని విషయాలు తెలియాల్సి ఉంది.

## పాలకీడు మండలంలో రేషన్ కార్డ్ల పంపిణీ ప్రారంభం



హుజూర్‌నగర్, : పాలకీడు మండలంలోని పలు గ్రామాల్లో బొత్తలపాలెం, అలింగాపురం, రాఘవాపురం, జానపహాడ్ గ్రామాల్లో తహసీల్దార్ కమలాకర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్వి సుబ్బారావు, మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్, బెల్లంకొండ నర్సింహారావు కొత్త రేషన్ కార్డ్ లను శుక్రవారం లబ్ధిదారులకు పంపిణీ చేసారు. పదేళ్ల తరవాత రేషన్ కార్డ్ లు చేతికి అందటంతో ప్రజలు సంతోష పడుతున్నారు. రేషన్ కార్డ్ ఆరోగ్య శ్రీ తో పాటు అనేక ప్రభుత్వ పథకాలకు ఉపయోగపడుతుందని ఎన్వి సుబ్బారావు, భూక్యా గోపాల్ చెప్పారు.

## ఉరేసుకుని మహిళ ఆత్మహత్య

కామారెడ్డి,: హైదరాబాద్‌లోని పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ మహిళ ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. కామారెడ్డికి చెందిన అనిల్, రవళి (27) ఎంఎన్ రెడ్డినగర్‌లో ఉంటున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. రవళి కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకుంది. కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు.

## 17వ వర్ధంతి సందర్భంగా సీపీఎం నివాళి

బోధన్, : బోధన్ పట్టణంలోని సీపీఎం అగ్ర నాయకులు మాజీ అఖిల భారత కార్యదర్శి హరికిషన్ సింగ్ సూరజిట్ 17వ వర్ధంతి సందర్భంగా పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ. రమేష్ బాబు మాట్లాడుతూ 12 సంవత్సరాల వయస్సులో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.

## అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

నిజామాబాద్ అర్బన్,: నిజామాబాద్ జిల్లా నవిపేట్ గ్రామంలో శుక్రవారం కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి పర్యటించారు. పీహెచ్సీ, మండల పరిషత్ పాఠశాల, సహకార సంఘానికి సంబంధించిన ఎరువుల గోదాంలతో పాటు ప్రైవేటు ఎరువుల గోదాం, అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం మండలపరిషత్ అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## శ్రీ కాలబైరవున్ని దర్శించుకున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే

ఎల్లారెడ్డి, ఆగస్టు 1(ఎ.ఎం.ఎస్): ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు శుక్రవారం తన జన్మదినం సందర్భంగా రామారెడ్డిలో దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు ఎమ్మెల్యేచే పూజలు చేయించారు. అనంతరం ఆశీర్వచనలు ఇచ్చారు. ఎల్లారెడ్డి ప్రజలు, రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని, వానలు సమృద్ధిగా కురిసి రైతు ఆనందంగా ఉండాలని కాలభైరవస్వామిని మొక్కినట్లు తెలిపారు.

## 77వ సారి రక్తదానం చేసిన డాక్టర్ ఎన్ బాలు

కామారెడ్డి, : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ వైద్యశాలలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు శుక్రవారం 77వ సారి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే తోటి వారి ప్రాణాలను కాపాడడమన్నారు. రక్తదానం చేసిన వారికి ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం గుండె సంబంధిత, కొలెస్ట్రాల్, క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని అన్నారు.

## మంత్రి పొన్నం, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మధ్య వాగ్వాదం

జూబ్లీహిల్స్, : బంజారాహిల్స్ సేవాలాల్ బంజారా భవన్‌లో జరిగిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌ల మధ్య శుక్రవారం వాగ్వాదం చోటుచేసుకుంది. "బీఆర్ఎస్ 10 ఏళ్లలో ఒక్క కార్డు ఇవ్వలేదని" మంత్రి వ్యాఖ్యలపై శ్రవణ్ తీవ్రంగా స్పందిస్తూ "6 లక్షల కార్డులు ఇచ్చాం" అన్నారు.

## సింగర్ అరెస్ట్.. 4.25 కేజీల గంజాయి స్వాధీనం

ఎల్‌బినగర్,: గంజాయి విక్రయిస్తున్న యువకుడు రాజాదిత్యాన్ (22)ను శుక్రవారం కొత్తపేట గ్రీన్ హిల్స్ కాలనీలో సరూర్‌నగర్ ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు.

మంచి కథలు, పాటలు రాస్తూ సింగర్‌గా గుర్తింపు పొందిన అతను డబ్బుల కోసం గంజాయి వ్యాపారంలోకి దిగాడు. అతని గదిలో 4.25 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఏపీ సీలేరు నుంచి తక్కువ ధరకు తీసుకువచ్చి హైదరాబాద్‌లో ఎక్కువ ధరకు అమ్ముతూ లాభపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

# హలో మాల చలో పెద్దపల్లి

## మంథని మండలమాల సంఘం ఐక్య పిలుపు

## ఐక్యమత్యముతో కదలండి మాలల ఐక్యతను చాటండి



మంథని( ప్రశ్న న్యూస్) మాల, మాల ఉపకులాల ఐక్యత కోసం అహర్నిశలు కష్టపడి రిజర్వేషన్ల విభజన వద్దు కల్సి ఉండడం ముద్దు రిజర్వేషన్ల పెంపుదల కోసం అంకిత భావంతో కృషి చేస్తున్న చెన్నూరు నియోజకవర్గం ఎస్సీ శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామికి కార్మిక, గనుల శాఖలు వరించినందున మాల జాతి సబండ వర్ణాలు వచ్చి ఘనంగా సత్కరించవలసిందిగా తెలియజేస్తున్నాం. మన జాతి బిడ్డను మనము గౌరవించుకునే సాంప్రదాయము మనకు తక్షణ కర్తవ్యంగా ఉంటుంది కాబట్టి. ప్రతి ఒక్కరు సన్మానానికి హాజరై ఖండా మాల జాతి వర్గాలు వచ్చి ఘన స్వాగతంతో కరకర ధనులతో జిల్లా లోని మాల మేధావులు, కార్మికులు, కర్షకులు, సామాజికవేత్తలు, రాజకీయ నాయకులు, ఉపాధ్యాయులు, ఇంజనీర్లు, డాక్టర్లు, సైనికులు, రైతులు సకాలంలో హాజరై ఆప్యాయత అనురాగాలతో రాబోయే భవిష్యత్తులో ఎస్సీ వర్గీకరణ వలన మాలలు నష్టపోతున్న విధానాన్ని ప్రతి ఒక్కరు ఆలోచించి అధికారంలో ఉన్న మంత్రి కి విన్నవించవలసినదిగా తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో అనేక సంఘాల వాళ్ళు పాల్గొని ఈ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేసి మన జాతి గౌరవాన్ని కాపాడవలసినదిగా అధిక సంఖ్యలో తరలివచ్చి సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా కోరుతున్నాము. మన జాతి కోసం ఒక్క రోజు కేటాయించి భారీగా తరలివెళ్లి సన్మాన కార్యక్రమంలో తన వంతు భాగస్వాములు కావాలని మంథని మండల మాల జాతి బిడ్డలకు పిలుపు నిస్తున్నాము. మాలల ఐక్యతను చాటి మన జాతి బిడ్డకు దిక్కులు పిక్కటిలే విధంగా ఘన స్వాగతం పలికి సన్మానించవలసినదిగా పిలుపు నిస్తున్నాము. నేడు 02 శనివారం రోజున పౌర సన్మాన కార్యక్రమం సాయంత్రం 4 గంటలకు ఎం బి గార్డెన్ డాక్టర్ వెంకటేశ్వర్లు క్లినిక్ ఎదురుగా పెద్దపల్లి కమాన్. ఈ కార్యక్రమంలో సామాజిక విశ్లేషకులు ఐ ఆర్ వి రాజు విజయవంతం చేయాలని పత్రికా ప్రకటనలో కోరారు.

# సీజనల్ వ్యాధులతోటి జిల్లా ప్రజలు సత మతమవుతున్నారు

## జిల్లాలో వైద్య ఆరోగ్య సేవలు అందించే వైద్యులు ప్రజల కోసం ముందుండాలి

## ఒక మాత్ర జీవితాన్ని కాపాడుతుంది, ఒక ఐడియా దేశాన్ని అభివృద్ధి చేస్తుంది

## ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పాలన యంత్రాంగం పైన దృష్టి పెట్టారు



మంథని (ప్రశ్న న్యూస్) మంథని నియోజక వర్గం పరిధిలో పూర్వకాలం వైద్యులు ధన్వంతరి, సుశ్రుతుడు, చరకుడు మొదలగు వారు వైద్యులు గా శాస్త్రవేత్తలుగా చరిత్రలో నిలిచిపోయారు ప్రజల పట్ల సేవా తత్పరత భావంతో వారి జీవితాలను అంకిత భావంతో పనిచేసి వైద్య వృత్తికి వన్నె తెచ్చిన శాస్త్రవేత్తలుగా వైద్యులు గా చలామణి అయ్యారు. నేటి పరిస్థితులలో వైద్యులు ధనార్జనే ధ్యేయంగా పనిచేసి కోట్లకు పడిగెత్తుతున్నారు. పేద ప్రజలు అనారోగ్యం పాలైతే సేవే పరామ వాదిగా పనిచేయడం లేదు. ప్రజలు పన్నుల రూపంలో చెల్లించే డబ్బులతో వైద్యులు, సిబ్బంది జీతాలు తీసుకుంటున్నారు.నేటి కాలంలో వైద్యము అంగట్లో సరుకు అయిపోయింది. పేద ప్రజల రుణము తీర్చుకోవడానికి వైద్యులు గొప్ప అవకాశంగా అలవర్చుకోవడం లేదు ఎందుకంటే ప్రైవేటు ప్రాక్టీస్ పెట్టి ప్రభుత్వ డ్యూటీలను విస్మరిస్తున్నారు. అలాంటి వైద్యులకు ప్రభుత్వాలు చెంపపెట్టుగా వారి సర్టిఫికెట్లను బ్లాక్ లిస్టులో పెట్టినట్లయితే కొంతవరకు ఇలాంటి దుశ్చర్యలను ఖండించిన వారుగా అధికారులు మిగులుతారు. మలేరియా , డెంగ్యూ, అతిసారా, కలరా, గవదబిళ్ళలు, జలుబు, కోరింత దగ్గు అనేక ఇబ్బందులతో ప్రజలు, చిన్నపిల్లలు మానసిక, శారీరక సమతుల్యత, పౌష్టికాహార లోపంతో క్యాలరీల, పోషణలేమి వ్యాధులు సంభవిస్తే జిల్లాలలోని వైద్యులు వ్యాధులు ముదిరిపోయినాయని చెప్పి వైద్య సిబ్బంది, యంత్రాంగం ప్రైవేట్ హాస్పటల్ లకు పంపిస్తున్నారు. వైద్యవిద్వాన్ పరిషత్ ద్వారా, డైరెక్టరేట్ మెడికల్ సంస్థ ద్వారా నిర్వహిస్తున్న వైద్య హాస్పిటల్ కు రోగులు వస్తే సకాలంలో వైద్య సేవలు చేయకుండా మమ అనిపిస్తున్నారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి తక్షణమే ఇలాంటి పర్యవసనాలకు గురికాకుండా వైద్య సేవలను అందుబాటులోకి తేవాలని ప్రజలు నిత్యము అధికారులకు విన్నపాలు చేస్తున్నారు. ప్రజలు రోగాల బారిన పడితే వారికి ఆత్మస్థైర్యము నింపే నాదులే కరువయ్యారు. వర్షాల సీజన్లో అనేక కొత్త కొత్త వ్యాధులు వ్యాపిస్తాయి. ఉన్న వ్యాధులనే నయం చేసే వైద్య నాధులే లేరంటే కొత్త వ్యాధుల నయం దేవుడెరుగు. ఇకనుండి అయినా వ్యాధుల నిర్మూలన కోసం వైద్యులు, నర్సులు, వ్యాధి నిర్ధారణ చేసే వైద్య నిపుణులు అన్ని రకాల టూల్స్, మెటీరియల్ వ్యాధి నిర్ధారణ చేసే పరికరాలు అందుబాటులో ఉండి ప్రజలకు చేదోడు వాదోడుగా సేవ చేస్తే సీజనల్ వ్యాధులను అరికట్టడానికి ముందు వరుసలో ఉన్న వైద్యులు గా సహాయకులుగా ప్రజల గుండెల్లో నాటుక పోతారు. ఇకనుండి అయినా జిల్లా యంత్రాంగము పర్యవేక్షణలో ప్రజలకు వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చి ప్రజల కష్టసుఖాలను అర్థం చేసుకున్న వారుగా మిగులుతారు. జిల్లాలో ఉచిత వైద్యము, ఉచిత విద్య పేద ప్రజల సంరక్షణ కోసం పాటుపడితే అదే పరమావధిగా ప్రజల గుండెల్లో మూల స్తంభాలుగా వైద్యులు నిలిచిపోతారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండడానికి తక్షణ కర్తవ్యంగా చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉంటున్న విషయాన్ని మరిచిపోకుండా తగిన జాగ్రత్తలు వహించి వ్యాధుల బారి నుండి తప్పించుకున్న వారుగా ఉంటారు. వ్యాధి బారిన పడితే నయము చేసుకోవడానికి ఆర్థిక స్తోమత లేక స్థిరార్తులను ఖర్చుపెట్టి బతుకు జీవుడని జీవితాలను నెట్టుగా వస్తున్నారు. ప్రజా పాలనలో రేవంత్ సర్కార్లో ప్రజల అవసరాల కోసం ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నిధులను తీసుకువచ్చి మెరుగైన సదుపాయాలను సమకూర్తే అధికారులు ప్రజల పట్ల నిర్లక్ష్యం వైన్చే ధోరణి సరికాదని అధికారులకు చెబుతున్నారు. మంత్రి జిల్లా పాలన యంత్రాంగం పైన సానుకూల ఉదాసీన వైఖరి ఆలంబిస్తున్నాడని అందరూ అనుకుంటుంటారు కానీ అన్ని గమనిస్తూ మంథని నియోజకవర్గంలోని అధికారుల పట్ల నిఘా నేత్రాలను పెట్టి ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించి అధికారులకు తగిన సూచనలు సలహాలను పాటించమని ప్రజల పట్ల నిర్లక్ష్య ధోరణి విడనాడి సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా గైడ్ చేస్తుంటారు. ప్రభుత్వ అధికారులు ప్రజలతో మమేకమై ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను పేద ప్రజలకు చేరువయ్యే దిశలో మసులుకోవాలని సూచిస్తారు.ఇలా మారని అధికారుల పైన కొరడా జులిపించడానికి కూడా వెనుకంజ వేయరు. మంత్రి పరిపాలన దక్షుడని అధికారులు గమనించి ఎలాంటి తప్పిదాలు జరగకుండా పేద ప్రజల రుణము తీర్చుకోవడానికి మీకు ఉద్యోగాలు ఇచ్చారు. ఇకనుండి అయినా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి తక్షణమే వివిధ ఆస్పటల్ లో పనిచేసే కేటగిరీల వారిగా వైద్యులను కేటాయించి తగిన సూచనలను, సలహాలను తక్షణ కర్తవ్యంగా భావించి పేషంట్ల పట్ల నిర్లక్ష్యము వాయించవద్దని నొక్కి వక్కాణించి వారికి చెప్పవలసిందిగా ప్రజలు అధికారులకు విన్నవిస్తున్నారు. జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్య, విద్యా, రెవెన్యూ, పంచాయితీ రాజ్, స్థానిక ప్రజా ప్రభుత్వం ద్వారా సేవ చేసే సిబ్బందిని భాగస్వాములను చేసి ప్రజలకు అనారోగ్య సమస్యల నుండి కాపాడవలసిన బాధ్యతలను గుర్తు ఎరిగి కలెక్టర్ అధికారులకు ఆదేశించవలసిందిగా ప్రజలు కోరుతున్నారు. జిల్లాలలో ముగ్గురు కలెక్టర్లు, ఐదుగురు, లేదా ఆరుగురు దాదాపుగా జిల్లా ఆఫీసర్లుగా సేవ చేస్తున్న వారిని కూడా అప్రమత్తం చేసి ప్రజలకు ఏ కష్టమొచ్చినా నష్టం వచ్చిన షేర్ చేసుకోవాల్సిన బాధ్యత అధికారుల పైన ఉన్నదన్న విషయాన్ని మర్చిపోవద్దు. ఏ శాఖ అధికారి అయిన తన శాఖకు న్యాయము చేస్తున్నాడా చేస్తలేడా తన గుండె మీద చేయి వేసుకొని చెప్పవలసిన బాధ్యత ఉన్నది. ఉద్యోగం వచ్చిందంటే ఆఫీసులో కూర్చుండి ప్రజల బాగోగులు పట్టించుకోకుండా చిట్ చాట్ చేయడం కాదు. అధికారి తన శాఖకు ఎంతవరకు న్యాయం చేస్తున్నారో ప్రజలు అర్థం చేసుకుంటారు. మీకు మీరే సర్టికట్లు ఇచ్చుకుంటే కుదరదు ఇకనుండి అయినా మీ పంథాలను పట్టింపులను మార్చుకొని ప్రజల కోసం సేవ చేయవలసిందిగా ముక్తకంఠంతో జిల్లా ప్రజలు పై అధికారులకు మొరపెట్టుకుంటున్నారు. ఇకనుండి అయినా ఉన్నతాధికారులు సేవ చేసే మార్గాన్ని ఎంచుకొని అభివృద్ధి మార్గంలో నడవాలని ప్రజలు కోరుకుంటున్నారు ఒకవేళ అధికారులలో మార్పు రానట్లయితే వారి యొక్క శాఖలకు సంబంధించిన మంత్రులకు ఫిర్యాదు చేసి ప్రజ పాలన సేవలను వినియోగించుకుంటారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిల ఫ్లెక్సీలకు పాలాభిషేకం



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాల్రాజ్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతిరెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమం జరిగింది.తెలంగాణ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అలాగే చేయించిన రూరల్ ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో భూపతిరెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.?

ప్రజలకు అవసరపడే పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేసి పెట్టిందని ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఈనాడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద ప్రజల గురించి ఆలోచించి వారికి ఏం కావాలో అలాంటి సహకారం చేస్తూ వస్తున్నారు.రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమని ధర్పల్లి మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్, చెలిమేల నరసయ్య, పుప్పాల సుభాష్, జెసిబి శ్రీనివాస్, చెలిమెల చిన్నా రెడ్డి, సురేందర్ గౌడ్,పోతరాజు, జీ ఆర్ గంగారెడ్డి, చక్రపాణి, ప్రతాప్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పెదవాడి “బ్రహ్మాస్త్రం” రేషన్ కార్డు: ఎమ్మెల్యే శ్రీ గణేష్

## రేషన్ కార్డుల పంపిణీలో పాల్గొన్న ఇన్చార్జి మంత్రి పొన్నం



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) తెలంగాణాలో ప్రజల ఆశీర్వాదంతో ప్రజాపరిపాలన ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన లబ్దిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ నిన్న శుక్రవారం మధ్యాహ్నం సికింద్రాబాద్ కంటోన్మెంట్ “లీ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పేర్కొన్నారు.గత పాలకులు

పేదలకు రేషన్ కార్డులు పంపిణీ చేయకుండా పదకొండు సంవత్సరాలు తాస్కరం చేశారని, నిరుపేదలకు సంక్షేమ పథకాలు వర్తించకుండా రేషన్ కార్డులు పంపిణీ చేయలేదని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఇందిరమ్మ రాజ్యం స్థాపించామని,అలాగే సిఎం పైలెట్ ప్రాజెక్టుగా జూలై 14 ,2025న సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల్ నుంచి ప్రారంభించిన విషయం అందరికి తెలిసిందే!నిన్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో “1150”మంది అర్హులైన లబ్దిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ తెలిపారు.కంటోన్మెంట్ నియోజకవర్గంలో మంజూరు అయిన 1150 నూతన రేషన్ కార్డులను నిన్న ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ, హైదరాబాద్ జిల్లా ఇంఛార్జ్ పొన్నం ప్రభాకర్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. నూతన రేషన్ కార్డులు పొందిన కుటుంబ సభ్యులకు కూడా ఆయన శు భాకాంక్షలు తెలిపారు.మొన్నటి వరకు తెలంగాణ రాష్ట్రంలో బోనాల పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ శ్రావణ మాసం నుంచి రేషన్ కార్డుల పండుగ జరుగుతుందన్నారు. ప్రస్తుతం మంజూరు అయిన 1150 కార్డులతో పాటు మరొక 3 నుంచి 4 వేల కార్డులు పరిశీలన దశలో ఉన్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు.త్వరలోనే వీటన్నిటి పంపిణీ ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.పేదల పక్షపాతి అయిన కాంగ్రెస్ పార్టీ ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు అందాలనేది లక్ష్యంగా పెట్టుకున్నాం.గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డును కూడా పంపిణీ చేయలేదు,రేషన్ కార్డు పంపిణీ చేయకపోవడం వెనుక టిఆర్ఎస్ పార్టీ కుట్ర దాగుందని ఆయన ఎద్దేవా చేశారు. ప్రతి సంక్షేమ పథకానికి రేషన్ కార్డు అవసరం కావడంతో రేషన్ కార్డు ఇవ్వకపోతే ప్రతి సంక్షేమ పథకాన్ని పేద ప్రజలకు అందకుండా చేయవచ్చనేది బి.ఆర్.ఎస్ ప్రభుత్వ ఉద్దేశమన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రివర్గం యుద్ధ ప్రాతిపదికన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు అందించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నారు కాబట్టే ఈరోజు పేదలకు బ్రహ్మాస్త్రం లాంటి ఆయుధాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందన్నారు. రేషన్ కార్డు పంపిణీ నిరంతర ప్రక్రియ, కంటోన్మెంట్ నియోజకవర్గంలో ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు వచ్చేవరకు నేను అధికారులతో నిరంతరం పర్యవేక్షిస్తాను. ఆరోగ్యశ్రీ, పెన్షన్, ఇందిరమ్మ ఇళ్లకు రేషన్ కార్డే ఆధారం కనుక కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డుల పంపిణీని వేగవంతం చేసిందన్న విషయం ప్రజలు మర్చిపోవద్దు. రేషన్ కార్డుల పంపిణీతో పాటు, మిగిలిన అభివృద్ధి కార్యక్రమాలకు కూడా మంత్రి, కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపి నియోజకవర్గానికి ప్రత్యేకి నిధులు కేటాయించి కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగం కావాలని విజ్ఞప్తి చేశారు.రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, అడిషనల్ కలెక్టర్ ముకుంద రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీధర్ ,కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద మల్లికార్జున్, కార్పొరేటర్ కొంతం దీపిక, బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు, వైస్ చైర్మన్ దేవేందర్, కంటోన్మెంట్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు బద్రీనాథ్ యాదవ్, రాజేష్ యాదవ్, సంతోష్ యాదవ్, తేలుకుంట సతీష్, గౌరీశంకర్, శ్రావణ్ ,శ్రీనివాస్, రేపల్లె వేంకటేశ్వర రావు, బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ సభ్యులు శరత్ కుమార్, ఆకాష్ రెడ్డి, దుర్గేష్ గౌడ్ ,రాము, అస్లాం, నాగినేని సరిత, దేవాలయాల కమిటీ చైర్మన్ లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, జిల్లా పౌరసరఫరాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# హలో సార్ ఎలా ఉన్నారు మార్నింగ్ వాక్ లో బిజెపి నేత



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో భాజపా శ్రేణులు కొత్తదనంతో ప్రజలకు దగ్గరైయ్యాడానికి శ్రీకారం చుట్టారు. సాధరణంగా ప్రజలు వీక్ ఎండ్ లోనే దర్శనమిస్తారు. వారంతపు సెలవుల్లో కూడా షెడ్యూల్ బిజీ బిజీగా ఉంటుంది. అదే ఉదయం పూట మార్నింగ్ వాక్ అంటూ పార్కుల్లోను, కాలనీ మీటింగ్ లో గుంపులుగా కనిపిస్తుంటారు.ఈ నేపథ్యంలో మార్నింగ్ వాక్ లో “చాయ్ పే చర్చ”అంటూ బిజెపి సీనియర్ నేత ఏనుగుల తిరుపతి నిన్న ఉదయం 119 డివిజన్ ఓల్డ్ బోయిన్ పల్లిలో ఉన్న హెచ్ఏఎల్ పార్క్ లో సీనియర్ సిటిజన్ వాకర్స్ తో చాయ్ పే చర్చలో భాగంగా డివిజన్ సమస్యలు పార్క్ లో ఉన్న సమస్యలు ఇతరత్రా విషయాలపై,ప్రస్తుత రాజకీయ పరిస్థితుల పై చర్చించారు. హస్మత్ పేట్ హరిజన బస్తీలో గత పది రోజులు క్రితం వరద బీభత్సం వలన ఇళ్లలో నీరు చేరి ప్రజలు నానారకాలుగా నరకయాతన అనుభవించారని బస్తీ వాసులు తెలిపారు.ఇదిలా జరగకుండా శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని అధికారులను కలిసి వివరిస్తామని తిరుపతి హామీ ఇచ్చారు.

అదిగాక మొన్న పడ్డ వర్షల కారణంగా స్థానికులు ఎదురుకున్న ఇబ్బందులు ప్రత్యేకంగా వర్షంలో తడుస్తూ చూసి చలించిపోయానని వాకర్స్ తో ఆయన అనుభవాలను పంచుకున్నారు. మళ్లీ మళ్లీ పునరావృతం కాకుండా మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకువెళ్లి అధికారులకు చర్యలు తీసుకోవాలని, అలాగే ఎంపీ నిధులతో భవిష్యత్తులో ఎలాంటి సమస్య తలెత్తకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకునేలా చూస్తామని ఆయన అన్నారు. వీలైనంత త్వరలో బోయిన్ పల్లి డివిజన్ ప్రాంతంలో చోటుచేసుకుంటున్న సమస్యలు ఎంపీ దృష్టికి తీసుకువేళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి, స్థానిక నాయకులు తిరుపతి ప్రశాంత్, అరుణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భాజపా నేత ఏనుగుల తిరుపతికి పెద్దల ఆశీస్సులు




కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) నగరంలో శ్రావణ మాసం శోభ కన్పిస్తుంది.ప్రతి ఇంట్లో తెలుగు ఇంటి ఆడపడుచులు శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారిని వివిధ రకాల పూలతో అలంకరించి పూజలు నిర్వహిస్తారు.పదకొండు రకాల ప్రసాదాలతో ఆ జగన్మాతకు నైవేద్యం సమర్పిస్తారు. శివపార్వతుల అనుగ్రహం అందరికి ఉండాలని శ్రావణంలో ఉపవాసాలు ఉంటు దీప ధూప నైవేద్యాలు భగవంతునికి సమర్పించి అందరు బాగుండాలి అని కోరుకుంటారు.ఈ నేపథ్యంలో కూకట్పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో ఉన్న మానస సరోవరం ఫేస్ త్రీ లో సీనియర్ సిటిజన్స్ అయిన రాజు దంపతులు నిన్న శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అలాగే బోయిన్ పల్లి డివిజన్ భాజపా సీనియర్ నాయకుడు ఏనుగుల తిరుపతి దంపతులను ఆ కుటుంబం ప్రత్యేకంగా ఆహ్వానించడంతో వారు అమ్మవారిని దర్శించుకున్నారు. పుణ్య దంపతులు వారిని ఆశీర్వదించారు.

# దేవదాయ శాఖ డైరెక్టర్ ను కలిసిన పెద్దమ్మతల్లి పాలకమండలి





కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) పాల్వంచ పెద్దమ్మతల్లి దేవాలయ పాలకమండలి సభ్యులు, ఈఓ తో కలిసి దేవదాయ శాఖ డైరెక్టర్ వెంకట్ రావు ఐఏఎస్ ను కలిసి పలు సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రం అందించారు. ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని, సిబ్బంది వేతనాల పెంపుతో పాటుగా అదనపు సిబ్బంది నియామకం తదితర అంశాలతో కూడిన వినతి పత్రం అందించిన పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావు పలు అంశాలపై దేవాదాయ డైరెక్టర్ తో చర్చించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ను పాలకమండలి సభ్యులు, ఈఓ శాలువాతో సత్కరించి ఆలయ జ్ఞాపికను అందించారు. పాలకమండలి చైర్మన్ వెంట ఆలయ ఈఓ రజని, పాలకమండలి డైరెక్టర్లు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, చెవ్ గాని పాపారావు, మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రేమ్ పాల్గొన్నారు.

# పదింతల లాభాలిస్తున్న సినిమా..!



ఇప్పుడున్న పరిస్థితుల్లో స్టార్ పవర్ తో సంబంధం లేకుండా సినిమా చిన్నదైనా పెద్దదైనా పెట్టుబడి వస్తే చాలు భగవంతుడాని నిర్మాతలు కోరుకుంటున్నారు. లాభాలు వస్తే అదృష్టం అన్నట్టు. కానీ సైయారా మాత్రం రూపాయికి పది రూపాయలు లాభం పంచుతూ డిస్ట్రిబ్యూటర్లను కనక వర్షంలో ముంచెత్తుతోంది. ఓవర్సీస్ లో చావా ఫైనల్ రన్ ని కేవలం రెండు వారాల్లోనే దాటేయడం చూసి బయ్యర్లకు నోటమాట రావడం లేదు. చావా 91 కోట్లు వసూలు చేస్తే సైయారా 94 కోట్లు దాటేసి వంద మార్కు వైపు పరుగులు పెడుతోంది. అసలు ఎక్కడ ఎప్పుడు ఆగుతుందో ఎవరికి అంతు చిక్కడం లేదు. అంతగా దుమారం రేపుతోంది.ఇంతా చేసి సైయారాకు అయిన బడ్జెట్ కేవలం 30 కోట్లు. ఇప్పటిదాకా 400 కోట్ల గ్రాస్ దాటిపోయింది. అర సహస్రం ఈ వీకెండ్ లో అయిపోతుంది. దీని తర్వాత కొత్త రిలీజులు హరిహర వీరమల్లు, మహావతార్ నరసింహ, సామ్రాజ్య, సన్నాఫ్ సర్దార్ 2, ధడక్ 2 లాంటివి ఎన్ని వచ్చినా, వస్తున్నా సైయారా మాత్రం జోరు కొనసాగిస్తూనే ఉంది. నిర్మాణ భాగస్వామిగా ఉన్న యష్ రాజ్ ఫిలిమ్స్ మార్కెటింగ్ ప్లాన్ బ్రహ్మాండంగా వర్కౌట్ అయ్యింది. మొదటి రోజు ఆఫర్లు ఇచ్చి వదిలేస్తే తర్వాత జనం వద్దన్నా ఎగబడుతున్న వైనం బాక్సాఫీస్ వద్ద కనిపిస్తోంది. ఉత్తరాది రాష్ట్రాల్లో అయితే మరీ దూసుకెళ్ళిపోతోంది.విచిత్రం ఏంటంటే తెలుగు రాష్ట్రాల జిల్లా కేంద్రాలు, నగరాల్లో సైయారాని థర్డ్ వీక్ లోనూ కొనసాగిస్తున్నారు.

ఇది ఒక కరంగా రేర్ ఫీట్ అని చెప్పాలి. ఎందుకంటే షారుఖ్, సల్మాన్ లాంటి వాళ్లే ఇంత లాంగ్ రన్ ని మైంటైన్ చేయలేక ఇబ్బంది పెడుతున్న ట్రెండ్ లో ఒక కొత్త జంట నటించిన లవ్ స్టోరీ ఇంత సెన్సేషన్ కావడం వింత కాక మరేమిటి. ఆహాన్ పాండే ఒక్కసారిగా హాట్ కేక్ అయిపోయాడు. దర్శకుడు మోహిత్ సూరికి మళ్ళీ డిమాండ్ పెరిగింది. హీరోయిన్ అనీత్ పడ్డా సంగతి సరేసరి. అవకాశాలు వెల్లువలా వచ్చి పడుతున్నాయి. ఇంతకీ సైయారా స్పీడ్ ని ఆపే మూవీ వార్ 2, కూలి అవుతాయేమో.

# శ్రీనిధి శెట్టి నేచురల్ లుక్స్ అదుర్స్



మోడల్ గా కెరీర్ స్టార్ట్ చేసిన నటి శ్రీనిధి శెట్టి... 2016లో మిస్ సుప్రనేషనల్ విజేత కూడా. ప్రస్తుతం తెలుగు, కన్నడం, తమిళ చిత్రాల్లో బిజీగా ఉంది. 2015 మిస్ కర్ణాకట, మిస్ బ్యూటిఫుల్ స్మైల్ టైటిల్స్ కూడా గెలుచుకుంది. 2018లో కన్నడ మూవీ కేజీఎఫ్ : చాప్టర్ 1 లో వెండితెరపైకి ఎంట్రీ ఇచ్చింది. 2022లో కేజీఎఫ్ : చాప్టర్ 2 లో ఆమె నటనకు పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు వచ్చింది. నేచరల్ స్టార్ నాని హీరోగా వచ్చిన హిట్ 3 మూవీలో శ్రీనిధి నటించింది. ఆ తర్వాత వరుసగా తెలుగులో అవకాశాలు వస్తున్నాయి.

సిద్ధు జొన్నలగడ్డతో కూడా నటిస్తోంది. ఇది కాకుండా ఇంకా 3 సినిమాలు లైన్లో ఉన్నాయి.

# భాగ్యశ్రీ హృదయాన్ని మాయం చేశారు



తాజాగా విడుదలైన కింగ్డమ్ భారీ ఓపెనింగ్స్ తో మొదలయ్యింది. టాక్, రివ్యూల సంగతి పక్కనపెడితే విజయ్ దేవరకొండ బ్రాండ్ తో పాటు గౌతమ్ తిన్ననూరి ఇమేజ్, అనిరుద్ రవిచందర్ సంగీతం బాగా ప్లస్ అయ్యాయి. అయితే ఫ్యాన్స్ కి టీమ్ ఊహించని ట్విస్ట్ ఇచ్చారు. యూట్యూబ్ లో 15 మిలియన్లకు పైగా వ్యూస్ తెచ్చుకున్న హృదయం లోపల సాంగ్ ని ఎడిటింగ్ లో తీసేశారు. సెకండాఫ్ లో ఎక్కడైనా వస్తుందేమోనని అభిమానులు ఎదురు చూశారు కానీ రాలేదు. నిజానికి కథలో ఉన్న సీరియస్ నెస్ వల్ల బలవంతంగా ఇరికిస్తే ఇంకాస్త మైనస్ అయ్యేది కానీ ఒకరకంగా చెప్పాలంటే ఎడిట్ చేయడమే మంచిదయ్యింది.తర్వాత జోడించే అవకాశాలు తక్కువే. ఇది ముందే గుర్తించి కాబోలు ఫుల్ వీడియో సాంగ్ ని రెండు నెలల క్రితమే అఫీషియల్ గా అప్లోడ్ చేశారు. అనిరుద్ కంపోజ్ చేసిన ఈ స్మూత్ మెలోడీ మ్యూజిక్ లవర్స్ ని ఆకట్టుకుంది. ఫ్లో ప్రకారం చూసుకుంటే అన్నదమ్ముల బాండింగ్ మీద ఎక్కువగా నడిచిన ఈ సినిమాలో ప్రేమకు పెద్దగా చోటు దక్కలేదు. విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ బోర్సేల మధ్య లవ్ స్టోరీకి స్కోప్ ఉన్నా గౌతమ్ తిన్ననూరి వాడుకోలేదు. ఆ మాటకొస్తే ట్రైలర్ లో చూపించిన కొన్ని షాట్లు, టీజర్ లో తగలబెట్టేస్తా అనే సీన్ మెయిన్ మూవీలో లేవు. దీనికి సమాధానం గౌతమ్, నవీన్ నూలి దగ్గరే ఉంటుంది. ఇది కాసేపు పక్కనపెడితే మిస్టర్ బచ్చన్ తరహాలో భాగ్యశ్రీ బోర్సేకు ఎక్కువ స్కోప్ దక్కలేదు. కథా గమనం వల్ల కొంత భాగానికి మాత్రమే పరిమితం కావాల్సి వచ్చింది. కాకపోతే ఇద్దరి మధ్య షూట్ చేసిన కొన్ని సీన్లు, ప్రేమకథ కోతకు గురైనట్టు తెలిసింది. మళ్ళీ రావా, జెర్సీకి భిన్నంగా ఈసారి మాస్ సీరియస్ బ్యాక్ డ్రాప్ ఎంచుకున్న గౌతమ్ తిన్ననూరి మొదటిసారి హీరో హీరోయిన్ మధ్య కెమిస్ట్రీని ఇంత తక్కువగా చూపిం చింది కింగ్డమ్ లోనే. ఇంకా రెండో భాగం ఉందంటున్నారు

# జై హనుమాన్.. ముందుకు కదులుతుందా?



టాలీవుడ్ చరిత్రలోనే అత్యంత ఆశ్చర్యపరిచే హిట్లలో ఒకటనదగ్గ 'హనుమాన్' సినిమా రిలీజై ఏడాదిన్నర దాటిపోయింది. పెద్దగా పేరు లేని కాస్టింగ్.. పరిమిత బడ్జెట్.. అయినా సరే అద్భుతమైన ఔట్ పుట్తో ప్రేక్షకులను ఆశ్చర్యపరిచాడు ప్రశాంత్ వర్మ. పాన్ ఇండియా స్థాయిలో సెన్సేషనల్ హిట్ అయిన ఈ సినిమాతో ప్రశాంత్ మీద ఒక్కసారిగా అంచనాలు పెరిగిపోయియి. 'హనుమాన్' సినిమాలోనే ఆ సినిమాకు సీక్వెల్ ప్రకటించిన ప్రశాంత్.. తర్వాత ఆ చిత్రంతోనే పలకరిస్తాడని అంతా అనుకున్నారు. కానీ ఇదిగో అదిగో అంటున్నారే తప్ప ఆ సినిమా ముందుకే కదలట్లేదు. మధ్యలో బాలీవుడ్ హీరో రణ్వీర్ సింగ్తో ఓ సినిమా తెరపైకి వచ్చింది. తర్వాత మోక్షజ్ఞతో ఓ సినిమాకు అంతా సిద్ధం అన్నారు. ప్రభాస్తో ఓ సినిమా ఓకే అయినట్లు వార్తలు వచ్చాయి. కానీ ఇవేవీ కార్యరూపం దాల్చలేదు. ఇవన్నీ పక్కకు వెళ్లి 'జై హనుమాన్' అయినా పట్టాలెక్కుతుందేమో అనుకుంటే అదీ జరగట్లేదు. 'జై హనుమాన్'లో కన్నడ నటుడు రిషబ్ శెట్టి హనుమంతుడి పాత్ర చేస్తాడని ప్రకటించి చాలా కాలమైంది. కానీ తర్వాత ఏ అప్డేట్ లేదు. 'కాంతార'ను ముగించాక రిషబ్ ఈ సినిమా కోసం అందుబాటులోకి వస్తాడనుకుంటే.. వేరే ప్రాజెక్టులు ఒక్కొక్కటిగా ప్రకటిస్తూ వెళ్తున్నాడు. ఆల్రెడీ హిందీలో ఛత్రపతి శివాజీ బయోపిక్ చేయాల్సి ఉంది. ఇప్పుడేమో అశ్విన్ గంగరాజు గుణ్ణం దర్శకత్వంలో రిషబ్ హీరోగా సితార ఎంటర్టైన్మెంట్స్ ఒక భారీ చిత్రాన్ని ప్రకటించింది. మరోవైపు 'కాంతార'కు మరో సీక్వెల్ కూడా చేయాలని రిషబ్ అనుకుంటున్నట్లు వార్తలు వస్తున్నాయి.

# కాస్టింగ్ కౌచ్‌కు సేతుపతి సమాధానం



అప్పుడప్పుడు కొందరు ఫిలిం సెలబ్రెటీలకు ఉన్న బయట ఇమేజ్‌కు భిన్నంగా కొన్ని ఆరోపణలు వస్తుంటాయి. వాటిని జనం నమ్మకపోయినా .. ఆ ఆరోపణలు సదరు వ్యక్తులను డిస్టర్బ్ చేస్తాయి. 'మీ టూ' ఉద్యమం మొదలయ్యాక తమకు జరిగిన అన్యాయం గురించి ధైర్యంగా అమ్మాయిలు గళం విప్పడం మొదలైంది. కానీ దీన్ని తమకు అనుకూలంగా వాడుకుని కొందరి మీద బురదజల్లే వాళ్లూ తయారయ్యారు. శేఖర్ కమ్ముల లాంటి క్లీన్ ఇమేజ్ ఉన్న వ్యక్తి మీద కూడా శ్రీరెడ్డి నిరాధారంగా ఆరోపణలు చేసి వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. శేఖర్ తీవ్రంగా స్పందించేసరికి తర్వాత ఆమె సైలెంట్ అయిపోయింది. ఇప్పుడు విజయ్ సేతుపతి మీద కూడా ఇలాగే రమ్య అనే మహిళ ఆరోపణలు చేయడం చర్చనీయాంశమైంది. తన స్నేహితురాలు సేతుపతి వల్ల ఇబ్బంది పడిందంటూ ఒక మహిళ సోషల్ మీడియా పోస్టు పెట్టి డెలీట్ చేయడం సంచలనం రేపింది. కోలీవుడ్లో కాస్టింగ్ కౌచ్ బాగా ఎక్కువగా ఉందని.. దీని వల్ల తన స్నేహితురాలు ఇబ్బంది పడిందని.. విజయ్ సేతుపతి ఆమెను ఇబ్బంది పెట్టాడని.. దీంతో తన ఫ్రెండు డిప్రెషన్‌కు గురైందని రమ్య అనే మహిళ పోస్ట్ పెట్టింది. ఐతే ఈ పోస్టు మీద సోషల్ మీడియాలో తీవ్ర వ్యతిరేకత వచ్చేసరికి దాన్ని ఆమె డెలీట్ చేసింది. ఈ నేపథ్యంలో సేతుపతి సైతం స్పందించాడు. తనను ఎన్నో ఏళ్లుగా చూస్తున్న వాళ్లంతా ఆమె ఆరోపణలు చూసి నవ్వుకున్నారని.. తనేంటో తనకు, చుట్టూ ఉన్న వాళ్లకు తెలుసని సేతుపతి వ్యాఖ్యానించాడు.

# నయా యాక్షన్ థ్రిల్లర్



హీరో అశ్విన్ బాబు మోస్ట్ అవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ 'వచ్చినవాడు గౌతమ్'. మామిడాల ఎం.ఆర్.కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. అరుణశ్రీ ఎంటర్టైన్మెంట్స్ ప్రొడక్షన్ నెం.3గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని నిర్మాత టి.గణపతి రెడ్డి నిర్మిస్తున్నారు. ప్రవల్లిక యోగి కో-ప్రొడ్యూసర్.ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో సినిమాపై అంచనాలు పెంచింది. హీరో అశ్విన్ బాబు బర్త్ డే సందర్భంగా ఆయనకి విషెస్ అందిస్తూ మేకర్స్ ఒక పవర్‌ఫుల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.'అశ్విన్ బాబు ఇంటెన్స్ లుక్‌లో కనిపించిన ఈ పోస్టర్ అందరినీ అలరిస్తోంది. ఇటీవలే భారీ బడ్జెట్‌తో హైవోల్టేజ్ క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్ పూర్తి చేశార. హై టెక్నాలజీని వాడి ఈ యాక్షన్ సీక్వెన్స్ షూట్ చేశాం. నిర్మాత గణపతి రెడ్డి ఎలాంటి రాజీ పడకుండా పెద్ద చిత్రాలకు ఏమాత్రం తీసిపోని ప్రొడక్షన్ విలువలతో సినిమాను తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి' అని దర్శకుడు మామిడాల ఎం.ఆర్.కృష్ణ చెప్పారు. 'ఇదొక పక్కా యాక్షన్ థ్రిల్లర్. అశ్విన్‌బాబు అద్భుతంగా నటించారు. ఆయన పోషించిన పాత్ర ప్రేక్షకుల్ని కచ్చితంగా సర్‌ప్రైజ్ చేస్తుంది. అలాగే కథాపరంగా కూడా ఈ సినిమా అందర్నీ మెప్పిస్తుంది. ఈ చిత్రాన్ని మా దర్శకుడు కృష్ణ ఎంతో అద్భుతంగా తెరకెక్కించారు. ఓ మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకు త్వరలోనే రాబోతున్నాం' అని నిర్మాత టి.గణపతి రెడ్డి అన్నారు.

# వాస్తవ సంఘటనలతో 'చేతబడి'



శ్రీ శారద రమణా క్రియేషన్స్ బ్యానర్ పై నంద కిషోర్ నిర్మాణంలో నూతన దర్శకుడు సూర్యాస్ రూపొందిస్తున్న చిత్రం 'చేతబడి' రియల్ ఇన్సిడెంట్స్ ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. దర్శకుడు సూర్యాస్ మాట్లాడుతూ,'చేతబడి అనేది 16వ శతాబ్దంలో మన ఇండియాలో పుట్టిన ఒక కల. రెండు దేశాలు కొట్టుకోవాలన్నా, రెండు దేశాలు కలవాలన్నా ఒక బలం, బలగంతో ఉండాలి. కానీ ఒక ఈవిల్ ఎనర్జీతో మనిషిని కలవకుండా అతన్ని చంపే విద్యే చేతబడి. అది ఎంత భయంకరంగా ఉంటుందో ఇప్పటికే చాలా సినిమాల్లో చూపించారు. ఇందులో చాలా విభిన్నంగా చూపి స్తున్నాం. మన బాడీలో ప్రతిదానికి ప్రాణం ఉంటుంది. అఖరికి వెంట్రుకలకు కూడా ప్రాణం ఉంటుంది. ఆ వెంట్రుకల ఆధారంగానే ఈ సినిమా ఉంటుంది. 1953 గిరిడ అనే గ్రామంలో రియల్‌గా జరిగిన యదార్థ సంఘటనను ఆధారంగా చేసుకుని ఈ కథను సిద్ధం చేశాం. సీలేరు అనే గ్రామంలో 200 సంవత్సరాల క్రితం వెదురు బొంగులు చాలా థిక్‌గా ఉంటాయి. వర్షం పడినా అవి నెలలోకి దిగవు. అలాంటి మట్టిలో బతికున్న నల్లకోడిని పెట్టి, అమావాస్య రోజు బాణామతి చేస్తే ఎలా ఉంటుంది అనేది ఇందులో చూపించబోతున్నాం' అని చెప్పారు. 'ఒకప్పుడు బాణామతి భయం వల్ల రాజకీయ, సామాజిక, మానసిక సమస్యలు తలెత్తాయి. ప్రజల అమాయకత్వాన్ని కొందరు ఆసరాగా చేసుకున్న వారి గురించి ఈ చిత్రంలో రియలిస్టిక్‌గా చూపించబోతున్నాం' అని నిర్మాత నందకిషోర్ చెప్పారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడిని కలిసిన
# సీనియర్ నాయకులు.



మంథని( ప్రశ్న న్యూస్) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డిని మంథని బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా ఆదివారం కలిశారు. ఈ నెల 5వ తేదీన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావ్, మొదటిసారిగా పెద్దపల్లి జిల్లాకు వస్తున్న సందర్భంగా బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి మంథని నియోజకవర్గం లోని బిజెపి సీనియర్ నాయకులను కొండపాక సత్య ప్రకాష్ , బోయినీ నారాయణ, కోరబోయిన మల్లికార్జున్ తదితరులు కలసి జరగబోయే రాష్ట్ర అధ్యక్షుని కార్యక్రమం గురించి సమాలోచనలు

## పాముకాటుతో మత్స్యకారుడు మృతి.



పెద్దపెల్లి( ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ పరిధిలోని బోయిన్ పేట గ్రామానికి చెందిన మత్స్యకారుడు తాళ్లపల్లి శేఖర్(45) మంథని రావులచెరువు వెంపటి మాత్తటి వద్దకు చేపలకు వేటకు వెళ్ళాడు. ప్రమాదవశాత్తు పాము కాటు వేయగా దాన్ని గమనించక శేఖర్ ఇంటికి వెళ్ళాడు. అకస్మారకస్థితిలోకి వెళ్లగా ఇంట్లో వాళ్ళు గమనించి హాస్పటల్ కు తరలించేందుకు సిద్ధం అవ్వగా అప్పటికే చనిపోయాడు. నిరుపేద కుటుంబానికి చెందిన మత్స్యకారుడు తాళ్లపల్లి శేఖర్ మృతి పట్ల సంతాపం ప్రకటించి ముదిరాజ్ సంగం ఆధ్వర్యంలో చనిపోయిన కుటుంబానికి సంఘ సభ్యులు ఆర్థిక సహాయం అందించారు. ప్రభుత్వం శేఖర్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని అభ్యర్థించారు.

## శివం టు శివం రోడ్డుకు
## భూమి పూజ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) పట్టణంలోని శివం టు శివం అర్హత శంకుస్థాపన కార్యక్రమాన్ని ఈరోజు శ్రీకాళహస్తి దేవస్థానం ఆలయ అధికారులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొని శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జలసుధీర్ రెడ్డి మాట్లాడుతూ నేడు శివం టు శివం రోడ్డు నిర్మాణ పనులను 19 కోట్ల 77 లక్షల 62 వేల 159 రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టామని తెలియజేశారు. గత ఎమ్మెల్యే శివం టు శివం రోడ్డును తామే ఏర్పాటు చేస్తున్న అని గొప్పలు చెప్పుకోవడం సమంజసం కాదన్నారు. 2014 2015 లో అప్పటి దేవస్థానం పాలకమండలి సమావేశంలో తన తండ్రి మాజీ మంత్రివర్యులు గోపాలకృష్ణారెడ్డి ఈ శివంటు శివం రోడ్డు నిర్మాణ పనులను చేపట్టే విధంగా అధికారకంగా కార్యాచరణ చేపట్టారని, అయితే అప్పుడు ప్రభుత్వం మారడంతో 49 కోట్ల రూపాయల వ్యయంతో ఈ శివం టు శివం పనులు చేయడానికి వైసిపి ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందన్నారు. తాము ఇప్పుడు 19 కోట్ల 77 లక్షల 62 వేల 159 రూపాయల వ్యయంతో ఈ రహదారి పనులకు పూర్తి చేస్తున్నామని ఎక్కడ 49 కోట్లు ఎక్కడ 19 కోట్లు , అని వైసిపి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు, ఈ విధంగా దేవస్థానం సొమ్ము దోచుకోవడం ఒక వైసీపీ ప్రభుత్వానికకే ఈ ఘనత దక్కుతుందన్నారు. ఇలా దేవస్థానంలో ఎంత దోచుకున్నారో తెలియవలసి ఉందన్నారు. శ్రీకాళహస్తి నాలుగు మాడా వీధుల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు ఏడు కోట్ల రూపాయలతో అప్పుడు ఎక్స్ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఏర్పాటు చేశారని ,అయితే దానిపై విచారణ జరుగుతామన్నారు. అంత డబ్బులు ఆ విద్యుత్ దీపాల ఏర్పాట్లకు అయి ఉండదని ఆయన స్పష్టం చేశారు. పందికొక్కుల్లా గత వైసిపి నాయకులు దేవస్థానం సొమ్మును భుజించారని దీనిపై విచారణ జరిపించి దేవస్థానానికి రావలసిన నగదును తిరిగి వసూలు చేస్తామని తెలియజేశారు. తన తండ్రి కల శివం టు శివం రహదారి అత్యంత హంగులతో హైదరాబాద్ ట్యాంక్ బండ్ తలపించే విధంగా నిర్మాణం చేపట్టి చూపిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్, తాటిపర్తిరవీంద్రనాథ్ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, కంటా రమేష్, పేట బాలాజీ, మిన్నల్ రవి, కాసనం రమేష్, చెంచయ్య నాయుడు, పోలూరు శ్రీనివాసులురెడ్డి, ఆంధ్రప్రదేశ్ గిరిజన సలహా మండల సభ్యులు ఎం సుబ్బయ్య,టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా నూతన పింఛన్లు



శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా నూతన పెన్షన్లను అందజేసిన రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి ఆ సందర్భంగా గురువారెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమీ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈరోజు యొక్క పెన్షన్ వస్తు భర్తలు చనిపోయిన మహిళలకు రాష్ట్రంలో లక్ష పైచిలుకు పెన్షన్లను అందిస్తున్న ఏకైక జవాబుదారీ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ది అన్నారు ఈరోజు రాష్ట్రంలో 65 లక్షల పైచిలుకు పెన్షన్లు అందిస్తూ ఒక్క పెన్షన్లకే 33 వేల కోట్ల రూపాయలని సంవత్సరానికి ఖర్చు చేసే ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే దేశ చరిత్రలో చంద్రబాబు నాయుడు ది కూటమీ ప్రభుత్వం అన్నారు గతంలో 1000 రూపాయలు పెంచడానికి 19 24 మధ్య జగన్ మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాల కాలం తీసుకుంటే మరి ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల ముందు నుంచే ఆనాడు సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా 4 వేల రూపాయల అందజేసిన ఘనత నారా చంద్రబాబునాయుడు ది అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి తో పాటు గ్రామ పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం యాదవ్ పార్టీ నాయకులు దామోదర్ రెడ్డి ధనంజయ మురళి వీఆర్వో పంచాయతీ సెక్రెటరీ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనరల్ ఆఫ్ డిఫెన్స్ ఎస్టేట్ శైలేంద్రకి విన్నపాల చిట్టా :నర్మద




కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ కు విచ్చేసిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ డిఫెన్స్ ఎస్టేట్స్ అధికారి "శైలేంద్ర నాథ్ గుప్తా"ని మర్యాదపూర్వకంగా కలిసిన కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ సభ్యులు బానుక నర్మద మల్లికార్జున్.ఈ సందర్భంగా సివిల్ మెంబర్ భానుక బోర్డు కార్యాలయంలో ఆయనతో మాట్లాడటం జరిగింది.సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో నెలకొన్న పలు సమస్యల పైన వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డ్ సీఈఓ మధుకర్ నాయక్, దినేష్ కుమార్ రెడ్డి (డీఈఓ ఎస్సిబి),పల్లవి విజయవంశీ (జాయింట్ సీఈఓ,ఎస్సిబి) కంటోన్మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని బజారు ప్రాంతాలలో గత 100 సంవత్సరాలుగా నివసిస్తున్న ఇండ్లను ఫ్రీహోల్డ్ చేయాలని విన్నపం.మా కంటోన్మెంట్ పరిధిలోని బజారు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజల తరపున ఈ విన్నపం పత్రాన్ని జనరల్ ఆఫ్ డిఫెన్స్ ఎస్టేట్ అధికారి శైలేంద్ర నాథ్ గుప్తాకి అందజేశారు. గత 100 సంవత్సరాలుగా, వేలాది మంది పేద ప్రజలు ఈ ప్రాంతాలలో నివాసముంటున్న విషయం విదితమే!కానీ రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన భద్రతా భూముల నియమ నిబంధనల ప్రకారం ఆ పేద ప్రజలను హక్కు దార్లను చేసి నిర్మాణ అనుమతులు పొందే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.సుమారు 9వేల నుండి 10వేల ఇళ్లు,మొత్తం16 బజారు ప్రాంతాల్లో ఉన్నట్లు నివేదికలో పేర్కొన్నారు.అలాగే వీటిలో 90 శాతం ఇండ్లు 100 గజాల లోపే నిర్మించబడి ఉన్నాయి.ప్రస్తుత కంటోన్మెంట్ బై లాస్ ప్రకారం వీరికి నూతనంగా హౌస్ నిర్మించుకోవడానికి గానీ, మరమ్మత్తులు చేయడానికి గానీ అనుమతులు లభించట్లేదు.ఈ పరిస్థితిలో, పేద ప్రజలకు తమ నివాస స్థలాలపై ఫ్రీహోల్డ్ హక్కు కల్పించవలసిందిగా లేఖలో పేర్కొన్నామని వివరించారు. ఇది శాశ్వతంగా సమస్యను పరిష్కరించడమే కాకుండా, పేద ప్రజలకు భద్రత కల్పించి, జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి తోడ్పడుతుంది నర్మదా ఈ సందర్భంగా తెలిపారు.ఈ అంశం మీ పరిధిలో ఉంది కాబట్టే ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.బానుక నర్మద మల్లిఖార్జున్ నామినేటెడ్ సభ్యురాలు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని బీ4 ఖాళీ భూముల పైన నివసిస్తున్న పేద ప్రజలకు భూ బదలాయింపు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారంతో ఇళ్ల పట్టాలను మంజూరు చేయవలసినదిగా అభ్యర్థించారు.ఈ విన్నపం ద్వారా మీ దృష్టికి తీసుకువచ్చాము.గత 40 సంవత్సరాలుగా బీ 4 క్యాటగిరికి చెందిన ఖాళీ రక్షణ శాఖ భూముల పైన పేద ప్రజలు చిన్న చిన్న ఇళ్లను నిర్మించుకొని నివసిస్తున్నారు. గతంలో కూడా రక్షణ శాఖ అధికారులచే ఈ భూములను ఖాళీ చేయాలన్న సూచనలు వచ్చాయి.కానీ స్థానికులకు భూమి లేక, ప్రత్యామ్నాయ మార్గం లేక పోవడం, వారు అక్కడినుండి వెళ్లలేకపోతున్నారు. ఇదివరకులాగే, రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించి, తద్వారా నివాసితులకు ఇళ్ల పట్టాలను ఇవ్వాలనే దిశగా మీరే చొరవ చూపాలని,రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి సమస్యకు పరిష్కారం చూపాలని ఆశిస్తున్నామన్నారు. భరో విషయం ఏమిటంటే సివిల్ పబ్లిక్ నివాస ప్రాంతాలకు సమీపంగా ఉన్న వాడుకలో లేని రక్షణ శాఖ భూములు (ఏ1, బీ4 ఖాళీ స్థలాలు)లను కంటోన్మెంట్ బోర్డుకు బదలాయించగలరని కోరుతున్నట్లు ఆమె లేఖలో పేర్కొన్నారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో సివిల్ ప్రజల నివాస ప్రాంతాలకు సమీపంగా పలు రక్షణ శాఖ భూములు (ఏ1 తరహా బీ4 తరహా) ఉన్నాయి.ఈ భూములు ప్రస్తుతం ఖాళీగా ఉండి,ఎటువంటి రక్షణ అవసరాలకు ఉపయోగపడడంలేదు కాబట్టి ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని,కంటోన్మెంట్ బోర్డు ద్వారా ఆ భూములను పార్కులు,పౌర వసతులు, కమ్యూనిటీ హాళ్లు అభివృద్ధి పనుల కోసం వినియోగించేందుకు వీలుగ వెసులుబాటు కల్పించాలన్నారు. బదలాయింపు జరిగితే,స్థానిక ప్రజలకు ఎంతో మేలుచేకూరుతుందని ఇశ భావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో వీటిని సమర్థవంతంగా ఉపయోగించుకోవచ్చని లేఖలో తెలిపారు.అలాగే సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఉద్యోగులకు భూ స్థలాల కేటాయింపు పై కూడా లేఖ అందజేస్తూ,1995 నుండి ఉద్యోగుల సంఘం నుంచి పలు మార్లు అభ్యర్థనలు, ప్రతినిధుల ద్వారా విజ్ఞప్తులు చేసినప్పటికీ,సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఉద్యోగులకు గృహస్థలాల కేటాయింపు సమస్య ఈరోజు వరకు పరిష్కారం కాలేదన్నారు.ఈ సమస్యను మరోసారి మీ దృష్టికి తీసుకువస్తున్నట్లు శైలేంద్ర నాథ్ గుప్తాకి వివరించారు. ఇటీవల హాస్మత్ పేట, తుర్కాపల్లి ప్రాంతాల్లో రెండు ట్రెంచింగ్ గ్రౌండ్లు ఉన్నాయి.ఈ ప్రాంతాలు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్నవి 1937లో నిజాం ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసిన భూములు. ప్రస్తుతం అవి ఆక్రమణకు గురయ్యే ప్రమాదంలో ఉన్నాయన్న విషయం గుర్తు చేశారు.అలాగే బోర్డు ఉద్యోగుల సామాజిక-ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే,వీరిలో 90 శాతం మంది ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెందినవారు, గ్రూప్ ఢీ ఉద్యోగులు (కర్మచారీలు) సఫాయి కార్మచారులు.వారి నాలుగు దశాబ్దాల కళ కళగానే ఉండి పోకుండా మీ హయాంలో న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.మరో కీలకమైన విషయం లేఖ రూపంలో అందజేశారు నర్మద. సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో భవన నియమావళి (బిల్డింగ్ బై లాస్) సవరణకు ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ (ఎఫ్ఎస్ఐ) భవన ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ పెంపునకు అనుమతులు ఆమోదించాల చర్యలు తీసుకోవాలని కోరారు. సంవత్సరాలుగా కంటోన్మెంట్ ప్రాంతంలో నివసిస్తున్న సివిల్ ప్రజల చిరకాల స్వప్నం సాకారం అవుతుందని నర్మద అన్నారు. కానీ ప్రస్తుత భవన నియమాలు కాలానుగుణంగా లేకపోవడం వల్ల ప్రణాళికబద్ధమైన అభివృద్ధి, ఆధునిక నిర్మాణ శైలి జరగడం లేదన్నారు.

పౌరులు, ఆర్కిటెక్టు, బిల్డర్లు తరచుగా భవన బిల్డింగ్ బై లాస్ సవరణ ఎఫ్ ఎస్ ఐని 1.5 నుండి 2.25కి పెంచాలని బోర్డుకు అభ్యర్థనలు వస్తున్నాయని లేఖలో తెలిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు హైదరాబాద్ నగర మధ్యలో ఉంది కాబట్టి నగరంలో బహు అంతస్తుల వాణిజ్య,నివాస కట్టడాలు ఏర్పడుతున్నా, ఎస్సీబీలో మాత్రం కేవలం 3 అంతస్థులు మాత్రమే అనుమతిస్తున్నారు. ఇది ప్రజలలో అసంతృప్తిని కలిగిస్తుంది.ఈ కఠినమైన పరిమితులు మధ్యతరగతి పేద ప్రజలకు శాపంగా మారిందని తెలిపారు. కాబట్టి, ఈ అంశాన్ని రక్షణ మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లి తక్షణమే ఆమోదించబడేలా చూడవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## మానవత్వం చాటుకున్న మేడ్చల్ ఆర్టీసీ ఉద్యోగులు



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ డిపో ఉద్యోగులు మానవత్వం చాటుకున్నారు. మేడ్చల్ బస్ డిపోకు చెందిన లక్ష్మప్ప అనే డ్రైవర్ ఇటీవలే అనారోగ్యం తో మృతి చెందగా మిగిత డ్రైవర్, కండక్టర్ మెకానిక్, సూపెర్వైసోర్ లు చందరూపం లో రూ. 76,450 జమ చేసి మృతి చెందిన డ్రైవర్ లక్ష్మప్ప కుటుంబానికి అందజేశారు. మేడ్చల్ డిపో మేనేజర్ సుధాకర్, అసిస్టెంట్ మేనేజర్ రామారావు అసిస్టెంట్ ఇంజనీర్ స్నేహలత సమక్షంలో డ్రైవర్ లక్ష్మప్ప కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ సుధాకర్ మాట్లాడుతూ మేడ్చల్ డిపోకు చెందిన డ్రైవర్ లక్ష్మప్ప అనారోగ్యంతో చనిపోవడం దిగ్భ్రాంతికి గురి చేసిందని, అయితే తోటి ఉద్యోగులు విరాళాలు సేకరించి మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులను అభినందిస్తున్నట్లు డిపో అసిస్టెంట్ మేనేజర్ రామారావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో వెల్ఫేర్ బోర్డు మెంబెర్ భూమి రెడ్డి, కిషన్ డిపో ఉద్యోగులు చోళ్ల శేఖర్, శివకుమార్ భూంపల్లి శ్రీనివాస్ శ్రీధర్ డిపో సోషల్ మీడియా ఇంచార్జ్ ఆనంద్ పాల్గొన్నారు.

## భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం

### పేద దళిత భూములను కబ్జా చేసే వ్యక్తులపై

### అట్రాసిట్ కేసు నమోదు చేయాలని ప్రజాసంఘాల డిమాండ్.



మంథని(ప్రజా న్యూస్) పెద్దపల్లి జిల్లా మంథని మండలం కూచిరాజ్ పల్లి గ్రామానికి చెందిన నక్క వివేక్ ,నక్క శేఖర్లు కలిసి ప్రజాసంఘాల నాయకులతో అదనపు కలెక్టర్కు శుక్రవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మంథని మండలం బట్టుపల్లి గ్రామంలోని సర్వేనెంబర్ 53/అ1/1/1 లో విస్తీర్ణం ఒక ఎకరం భూమి పట్టాదారు మా నాన్న అయినా నక్క పోచం తండ్రి ఆశాలు పేరిట తెలంగాణ ప్రభుత్వం పట్టాదారు పాస్ పుస్తకం భూమి యజమాని హక్కు పత్రం పొంది ఉన్నప్పటికీని దళితుల భూములను కొనరాదు అమ్మ రాదు అనే విషయాన్ని గుర్తు ఎరిగి గత మూడు సంవత్సరాల నుండి బట్టుపల్లి గ్రామానికి చెందిన యాదవ కులానికి సంబంధించిన కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా దళితునీ భూమిని కబ్జా చేసి మాకు అడ్డుపడుతున్నారని మా భూమిని దున్నుకోవడానికి వెళితే మీకు భూమి ఎక్కడిది ఇష్టమైన రీతిలో దళితులమని తిడుతున్నారని మాపైన దాడులకు కూడా తిరగబడుతున్నారని అదనపు కలెక్టర్ కు వినతి పత్రంలో తెలియజేయడం జరిగింది .మా తాత తండ్రుల నుండి వచ్చిన ఎకరం భూమిని అన్ని అర్హతలు కలిగి ఉన్న మాకు ఇవ్వాలని రెవెన్యూ అధికారుల చుట్టూ గత మూడు సంవత్సరాల నుండి తిరుగుతున్నామని అధికారులు సానుకూలంగా స్పందించిన కూడా భూమి కబ్జా చేసిన వ్యక్తులు దౌర్జన్యంగా దున్నుకుంటున్నారని తిరిగి మా భూమిని మాకు కబ్జాదారుల నుండి ఇప్పించగలరని దళిత కుటుంబం జిల్లా ఆదన కలెక్టర్ కు దళిత ప్రజా సంఘాల నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు.

## మత్స్యకారుల సమస్యలను
# వెంటనే పరిష్కరించండి

### రాష్ట్ర మత్స్యశాఖ చైర్మన్ కు వినతి పత్రం అందజేసిన జిల్లా డైరెక్టర్లు



మంథని(ప్రశ్న న్యూస్) మత్స్యకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ను పెద్దపెల్లి జిల్లా మత్స్య పరిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్లు కోరారు. శుక్రవారం హైదరాబాద్ లోని రాష్ట్ర ఫిషరీస్ కార్యాలయంలో రాష్ట్ర మత్స్య పరిశ్రామిక సహకార సంఘం చైర్మన్ మెట్టు సాయికుమార్ ను మత్స్య పరిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్లు ముకుమ్మడిగా కలిసి పలు సమస్యల పై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం అందించే ఉచిత చేప పిల్లల పంపిణీ గత ఏడాది నాసిరకం ఉండడంతో చేప పిల్లలను చాలా ఆలస్యంగా ఇవ్వడంతో రాష్ట్ర వ్యాప్తంగా వాపస్ పంపించడం జరిగిందన్నారు. ఈ యేడాది అయిన నాణ్యమైన పెద్ద చేప పిల్లలను సరైన సమయంలో అందించాలని అన్నారు. అలాగే మత్స్యకారులకు మత్స్యశాఖ ఆధ్వర్యంలో పలు నూతన పథకాలను ప్రవేశ పెట్టీ మత్స్యకారులకు తోడుగా ఉండాలని రాష్ట్ర చైర్మన్ ను కోరమన్నారు. మా సమస్యలను విన్న రాష్ట్ర ఛైర్మన్ సాయికుమార్ సానుకూలంగా స్పందించారన్నారు. గత యేడాది లాగ జరిగిన తప్పులు ఈసారి పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారన్నారు. మత్స్య కార్మికులకు కొత్త పథకాలు పెట్టీ ప్రోత్సహిస్తామని హామీ ఇవ్వడం శుభ పరిమాణమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా డైరెక్టర్లు పోతరవేని క్రాంతి కుమార్, అయిలావేని వీరాస్వామి, పెద్దపల్లి సుజాత పోచయ్య, చిట్ల శ్రీనివాస్, తాళ్ళ తిరుపతి, రేళ్ళ కోటయ్య, బోయిరి శ్రీకాంత్, పొలవేని మొండయ్య, మాజీ వైస్ ఎంపీపీ పిట్టల రవి కుమార్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో
## తండ్రీ కొడుకులకు ఐదేళ్ల జైలు శిక్ష

### వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ : వీరప్రసాద్



హత్యాయత్నం కేసులో నిందితులైన తండ్రి, కొడుకులకు ఐదు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధిస్తూ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి అజయ్ కుమార్ జాధవ్ శుక్రవారం తీర్పు వెలువరించారని శుక్రవారం వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్ వెల్లడించారు.సీఐ వెల్లడించిన వివరాల ప్రకారం, బోయినిపల్లి మండల కేంద్రానికి చెందిన అలువాల లచ్చవ్వ అనే వ్యక్తి తన కుమారుడు శ్రీనివాస్ భార్య ఆత్మహత్యకు శ్రీనివాస్, కుటుంబ సభ్యులే కారణమని భావించి,2023 ఫిబ్రవరి 17న, మల్లయ్య తన కుమారుడు విజయ్‌తో కలిసి చింతలఠాణా గ్రామ శివారులోని ప్లాట్ వద్ద శ్రీనివాస్, అతని స్నేహితుడు మోహన్‌లపై కర్ర, ఇనుప రాడుతో దాడి చేయగా శ్రీనివాస్ తీవ్రంగా గాయపడ్డాడని, బాధితుడు ఆసుపత్రిలో చికిత్స పొందాడని పోలీసులు పిర్యాదు స్వీకరించి,అప్పటి ఎస్సై ఎండి రఫీక్ ఖాన్ కేసు నమోదు చేశారని, అనంతరం సి.ఐ వెంకటేష్ దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టు విచారణలో సిఎంఎస్ ఎస్సై రవీంద్రనాయుడు, కానిస్టేబుల్ మధుసూదన్, కోర్టు కానిస్టేబుల్ సురేష్ సాక్ష్యాలు సమర్పించగా, ప్రాసిక్యూషన్ తరఫున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజిరెడ్డి వాదించారు. అన్ని ఆధారాలను పరిశీలించిన కోర్టు నిందితులకు శిక్ష విధించింది.ఈ కేసులో శిక్ష పడేలా కృషి చేసిన విచారణ అధికారులు ఎండి రఫీక్ ఖాన్, సి.ఐ ఓ. వెంకటేష్, ప్రస్తుత సి.ఐ వీర ప్రసాద్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ గౌరు రాజీ రెడ్డి,సిఎంఎస్ ఎస్సై రవీంద్రనాయుడు, కానిస్టేబుల్ మధుసూదన్, కోర్టు కానిస్టేబుల్ సురేష్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు 100% వాస్తవం

## మద్దతు తెలుపుతున్న టీజేఎస్ఎస్ జనరల్ సెక్రెటరీ గౌటి రామకృష్ణ

- డిగ్రీ పాస్ అయితేనే జర్నలిస్టుగా పరిగణించండి
- చిన్న పత్రికలకు ఎంపానెల్ మెంట్ చేయండి
- డిపిఆర్ఓ లు అర్హత ఎగ్జామ్ పెట్టిన తర్వాతనే అక్రిడేషన్లు జారీ చేయండి
- నకిలీ జర్నలిస్టుల ప్రక్షాళన అత్యవసరం





హైదరాబాద్(ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జర్నలిస్టుల అర్హతలపై చేసిన వ్యాఖ్యలను తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం (టీ.జే.ఎస్.ఎస్.) ప్రధాన కార్యదర్శి, "ప్రజా ప్రశ్న" జాతీయ దినపత్రిక ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఇంచార్జి గౌటి రామకృష్ణ సమర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజంగానే "అ,ఆ,ఇ, ఈ లు రానోడు కూడా జర్నలిస్ట్ అని చెప్పుకునే పరిస్థితి వచ్చిందన్నారు. నిజమైన విలువలు, బాధ్యతలతో జర్నలిజం చేయని వారిని వేరుచేయడం సమాజానికి అవసరమని నిజంగా ప్రశ్నించే, సమాజం కోసం పనిచేసే జర్నలిస్టులు గౌరవం పొందాలి. మిగతావారిని పక్కన పెట్టాలి" అని పేర్కొన్నారు. సీఎం వ్యాఖ్యలు జర్నలిస్టు వృత్తి పరిరక్షణకు, నిజాయితీగా పనిచేసే వారిలో నమ్మకాన్ని మరింత పెంపొందించేందుకు దోహదం చేస్తాయని గౌటి రామకృష్ణ అభిప్రాయపడ్డారు.

### జర్నలిస్టుల సమస్యలపై ఆవేదన..

గౌటీ రామకృష్ణ మాట్లాడుతూ పలు రంగాల్లో వ్యాపారాలు కొనసాగిస్తూ ఆర్థిక లాభాలు పొందుతున్న వారు సొమ్ము చెల్లించి అక్రెడిటేషన్ కార్డులను సులభంగా పొందుతున్నారని, ఫీల్డ్‌లో కష్టపడి పనిచేసే జర్నలిస్టులు మాత్రం అక్రిడేషన్ కార్డు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని పత్రికా యజమాన్యాలు అక్రిడేషన్ కార్డులను అనర్హులకు అమ్ముకొని నిజమైన జర్నలిస్టులకు అన్యాయం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. మరికొన్ని పత్రికల యజమానులు అక్రిడేషన్ కార్డులు ఇస్తామని డబ్బులు తీసుకుని ఇప్పటివరకు ఇవ్వలేదని ఇలా కొన్ని పత్రిక యజమాన్యాలు డబ్బును దోచుకోవడం జరిగిందన్నారు.

### ప్రభుత్వానికి విజ్ఞప్తి..

- ప్రతిభ కలిగిన జర్నలిస్టులను గుర్తించేందుకు ప్రతి జిల్లా డిపిఆర్ఓ లు ప్రతిభా పరీక్షలు నిర్వహించాలి.
- జర్నలిస్టుల అర్హతకు కనీసం డిగ్రీని ప్రమాణంగా పరిగణించాలి.
- చిన్నపత్రికలను ప్రోత్సహిస్తూ వాటి సేవలకు ప్రభుత్వం ఆదరణ చూపాలి. వెంటనే ఎంపానెల్మెంట్ చేయాలి
- అర్హులైన జర్నలిస్టులకు మాత్రమే అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలి

"జర్నలిస్టుల వృత్తి గౌరవాన్ని కాపాడే దిశగా రేవంత్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని గౌటి రామకృష్ణ స్పష్టం చేశారు.

# జీహెచ్ఎంసీ సీసీపీ శ్రీనివాస్ ఏం పట్టించుకోరా..?

## అవినీతి ఆరోపణలు వచ్చిన అధికారులపై చర్యలు ఉండవా.?

- సీసీపీ ది నిర్లక్ష్యమా.? బాధ్యతారాహిత్యమా.?
- అవినీతి అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోనప్పుడు నిబంధనలు ఎందుకు.?
- జీహెచ్ఎంసీలో అధికారుల అవినీతిపై కమిషనర్, సిసిపి మౌనం అవినీతిని ప్రోత్సహించడానికేనా.?
- ఉన్నత అధికారులే చర్యలు తీసుకోకుంటే కిందిస్థాయిలో అవినీతి అక్రమాలు కట్టడి అయ్యేది ఎలా.?
- వేల కొద్ది ఫిర్యాదులు,పట్టించుకోని ఉన్నత అధికారులు, తీరని సమస్యలు
- ప్రభుత్వ జీతాలు సరిపోక అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలుకుతున్నారా.?
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోరా.?

హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్) గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ శాఖలో కిందిస్థాయి సిబ్బంది, అధికారులపై సీసీపీ శ్రీనివాస్ కు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో ఉన్న టౌన్ ప్లానింగ్ అధికారులు సీసీపీకి ప్రతినెల రొక్కం చెల్లిస్తున్నారా.? అందుకనే టౌన్ ప్లానింగ్ అధికారులపై ఎన్ని ఫిర్యాదు వచ్చిన, అవినీతి అక్రమాలపై సాక్షాలతో ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సీసీపీ శ్రీనివాస్ చర్యలు తీసుకోడం మరిచిపోవడంతో గ్రేటర్ హైదరాబాదులో 30 సర్కిల్లో టౌన్ ప్లానింగ్ ఏసీపీలు, సిబ్బంది అవినీతికి అంతం లేకుండా పోయింది. అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ టౌన్ ప్లానింగ్ అధికారుల జేబుల్లో ప్రభుత్వ అనుమతికి విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నట్టు సీసీపీ కానీ అటు కమిషనర్ కానీ చర్యలు తీసుకోకపోవడంతో, సిబ్బంది కిందిస్థాయి అధికారులు రెచ్చిపోయి మరి అక్రమ నిర్మాణాలను చేయిస్తూ హైదరాబాద్ నగరాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని ప్రజలు బాహటంగా విమర్శిస్తున్నారు అయినా మన అధికారుల్లో కనీస చలనం లేకపోవడం విస్మయాన్ని కలిగిస్తోంది. గ్రేటర్ హైదరాబాదులో ఉప కమిషనర్లు, జోనల్ కమిషనర్లు, ఏసీపీలు, అసలు సీసీపీ చెప్పిన విదంగా నడుచుకుంటున్నారా.? జిహెచ్ఎంసి నియమనిబంధనలను అమలు చేయని అధికారులపై సీసీపీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు, వాళ్ళని సస్పెండ్ చేయడానికి ఎందుకు వెనకడుగు వేస్తున్నారో ఆయనకే తెలియాలి. ఫిర్యాదు చేసిన అధికారులపై ఆయన మౌనంతో మరింత బలం చేకూరి రెచ్చిపోయి మరి అవినీతి అక్రమాలకు పాల్పడుతూ అక్రమ నిర్మాణంలో చేయిస్తూ జిహెచ్ఎంసి ఆదాయానికి గండి కొడుతున్న సీసీపీ మాత్రం తనకేమీ పట్టనట్లు వ్యవహరించడం చూస్తుంటే ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు, ఇలాంటి ఉన్నత అధికారులు ఉండడం వల్లే ప్రభుత్వ కార్యాలయాలు అవినీతి అక్రమాలకు కేర్ ఆఫ్ అడ్రస్ గా మారాయి అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న వివిధ దినపత్రికల్లో కథనాలు ప్రచురించిన జోనల్ కమిషనర్లకు, సీసీపీకి ఫిర్యాదులు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక సీసీపీ శ్రీనివాస్ ఆంతర్యం ఏమిటి అని మున్సిపల్ శాఖ నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే తెలియాలి. కండ్ల ముందే ఇంత భారీ స్థాయిలో అవినీతి అక్రమాలు చేస్తూ జిహెచ్ఎంసి ఆదాయానికి గండి కొడుతుంటే సిబ్బంది, అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే ఉన్నత అధికారులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తప్పుడు నివేదికలు అందిస్తున్నారా.? కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అక్రమాలకు పాల్పడుతున్న మున్సిపల్ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని చెప్పి ముఖ్యమంత్రి పదేపదే చెప్పిన సీసీపీ, కమిషనర్లు ఎక్కడా కూడా అధికారులను, కిందిస్థాయి సిబ్బందిని బదిలీ చేసిన సంఘటనలు కానీ ఎక్కడ లేకపోవడం వెనకాల ఏసీపీలకు, సిబ్బందికి సీసీపీతో ఉన్న సంబంధాలే టౌన్ ప్లానింగ్ అధికారులకు శ్రీరామరక్షగా మారుతున్నాయా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ ఉన్నత స్థాయి అధికారులతో గ్రేటర్ హైదరాబాదులో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై విచారణ చేపట్టాలని మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుల అవినీతి అక్రమాలపై సైతం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ అధికారులు తమ జేబులు నింపుకుంటున్నారని గ్రేటర్ హైదరాబాద్ లో టాక్స్ ల రూపంలో వసూలు చేస్తున్న టాక్స్ అధికారులు అవినీతి అక్రమాలకు



పాల్పడుతున్నారని గ్రేటర్ హైదరాబాదులో రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మున్సిపల్ శాఖపై ప్రత్యేకమైన చర్య తీసుకుని విచారణ చేపడితే మున్సిపల్ అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడతాయని ప్రభుత్వానికి ఆదాయం నిండుగా వస్తుందని ప్రజలు కోరుతున్నారు.

### రూ. 4,000 లంచం తీసుకుంటూ

# పట్టుబడ్డ ఆర్ఐ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దూకుడు పెంచింది. తాజాగా శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలంలోని ఆర్ఐ (రెవెన్యూ ఇన్‌స్పెక్టర్) బాలసుబ్రమణ్యం ఒక వ్యక్తి నుంచి రూ. 4,000 లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. కళ్యాణలక్ష్మి పథకానికి సంబంధించిన పని కోసం లంచం అడిగినట్లు బాధితుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన వెలుగుచూసింది. భూత్పూర్ రెవెన్యూ కార్యాలయంలో వివిధ పనుల కోసం వచ్చే వారి నుంచి పెద్ద ఎత్తున లంచాలు వసూలు చేస్తున్నారని గతంలోనూ ఆరోపణలు ఉన్నాయి. ఈ కళ్యాణలక్ష్మి కేసులో, ఒక గ్రామస్థుడు పక్కా ఆధారాలతో ఏసీబీ అధికారులకు సమాచారం అందించాడు. దీంతో వ్యూహాత్మకంగా వ్యవహరించిన ఏసీబీ అధికారులు, మండల ఆసుపత్రి సమీపంలో బాధితుడి నుంచి డబ్బులు తీసుకుంటుండగా ఆర్ఐ బాలసుబ్రమణ్యంను వల పన్ని పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ సీహెచ్ బాలకృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది ఈ ఆపరేషన్ నిర్వహించారు.

# కవిత దీక్షకు నో పర్మిషన్




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) : బీసీ బిల్లులను కేంద్రం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 4, 5, 6 ల్లో 72 గంటల దీక్ష చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షులు, ఎమ్మెల్సీ కవిత ప్రకటించారు. హైదరాబాద్ ఇందిరాపార్కు దగ్గర ఆమె నిర్వహించాలనుకున్న దీక్షకు పోలీసులు పర్మిషన్ ఇవ్వలేదు. శాంతిభద్రతల దృష్ట్యా అనుమతి ఇవ్వలేమని చెప్పారు. దాంతో కవిత హైకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించారు.

ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా 72 గంటల నిరాహార దీక్ష చేసి తీరుతానని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే దాకా తన పోరాటం కొనసాగుతుందని చెప్పారు. బీసీ బిల్లు సాధన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకు ఈ దీక్ష చేస్తున్నట్టు ఆమె తెలిపారు. కాంగ్రెస్ కి నిజంగా చిత్తశుద్ధి ఉంటే.. అన్ని పార్టీలతో అఖిలపక్షం ఏర్పాటు చేసి ఢిల్లీకి తీసుకెళ్లాలని కవిత మరోసారి డిమాండ్ చేశారు.

# రాజాసింగ్ ఎన్‌కౌంటర్‌కి స్కెచ్

## సంచలనాలు బయటపెట్టిన రాజాసింగ్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) : ఎమ్మెల్యే రాజాసింగ్‌పై గతంలో కొద్దిలో మిస్ అయిన ఎన్‌కౌంటర్ గురించి ఆయనే స్వయంగా చెప్పిన షాకింగ్ న్యూస్ ఇప్పుడు వైరల్ అవుతోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం తనను ఎన్‌కౌంటర్ చేయడానికి ప్లాన్ చేసిందని ఓ టీవీ ఇంటర్వ్యూలో రాజాసింగ్ బాంబు పేల్చారు. ఆయన హిందువాహినిలో చేరి యువతను ధర్మం వైపు నడిపించే కార్యక్రమాలు చేస్తుండేవారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వానికి అది ఇష్టం లేదు. ఎక్కడికి వెళ్లినా 144 సెక్షన్ పెట్టి, తన ప్రోగ్రామ్స్ అడ్డుకునేందుకు ప్రయత్నించిందని రాజాసింగ్ ఆరోపించారు. ఎవరైనా హిందువులను మతం మార్చేందుకు ప్రయత్నిస్తే వెంటనే తాము వెళ్ళి అడ్డుకునేవాళ్లమని, దాంతో కాంగ్రెస్ ప్రభుత్వం తమపై కక్ష గట్టిందని చెప్పారు. లేనిపోని కేసులు పెట్టి, జైలుకు పంపినా, బయటకు వచ్చిన వెంటనే మళ్లీ ధర్మం కోసం పనిచేశామని రాజాసింగ్ తెలిపారు. ఇక అసలు ఎన్‌కౌంటర్ డ్రామా గురించి చెప్తూ, రాజాసింగ్ "కాంగ్రెస్ ప్రభుత్వం నన్ను, నాతో పాటు మరో హిందువాహిని కార్యకర్తను ఎన్‌కౌంటర్ చేయడానికి భారీ ప్లాన్ వేసింది. నన్ను అడవిలోకి తీసుకెళ్లారు. ఆ ఆపరేషన్‌కు బాధ్యత వహించిన పోలీస్ ఆఫీసర్ హిందువే. కానీ, ఆయనకు నా గురించి ఏమీ తెలియదు. ఉన్నతాధికారులు కేవలం 'ఎన్‌కౌంటర్ చేయాల్సిందే' అని ఆర్డర్ ఇచ్చారు. ఆ పోలీసు నన్ను జీపు నుంచి దింపి, 'పరిగెత్తమని' చెప్పి, తన గన్ లోడ్ చేసుకుంటున్నారు. అప్పుడే నాకు అర్థమైంది, నన్ను కాల్చబోతున్నారని. ""నేను వెంటనే ఆ ఆఫీసర్‌తో, 'సార్, ఉరకడం ఎందుకు? ఇక్కడే కాల్చేయండి. ధర్మం కోసం చస్తాం, ఇదే మా కల' అని చెప్పా. నా మాటలు విని ఆ ఆఫీసర్ షాక్ అయ్యాడు. 'ఏంటి ధర్మం గురించి మాట్లాడుతు న్నారేంటి?' అని ఆలోచనలో పడ్డాడు. అప్పుడు ఆయన, 'మీరు ఎవరు?' అని అడిగాడు. దాదాపు రెండు గంటల పాటు మేం మా కార్యక్రమాలను చెప్పాం. హిందువాహిని, మా పోరాటం గురించి వివ రించాం. అప్పుడు ఆ ఆఫీసర్‌కు అర్థమైంది, 'మిమ్మ ల్ని చంపి ఉంటే నాకు పెద్ద పాపం తగిలేది' అని ఫీలయ్యాడు."ఇక అక్కడ నుంచి ట్విస్ట్ ఏంటంటే, ఆ పోలీస్ ఆఫీసరే కొన్ని టీవీ ఛానెళ్లకు "రాజాసింగ్‌ను ఎన్‌కౌంటర్ చేయబోతున్నారు" అని లీక్ చేశారట. ఈ వార్త మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఎన్‌కౌంటర్ ఆర్డర్ ఇచ్చిన ఉన్నతాధికారులే భయపడి, "ఆపేయ్, ఆపేయ్" అని ఆ ఆఫీసర్‌కు ఫోన్ చేశారట. అలా రాజాసింగ్, తన సహచరుడు ఎన్‌కౌంటర్ నుంచి తృటిలో తప్పించుకున్నారని సంచలన విషయాలు బయటపెట్టారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588